శ్రీమద్భగవద్గీత (తెలుగు)
పంచమముద్రణము! వెల రూ 4-0-0.
(ప్యాకింగు పోస్టేజి రూ 0-9-0)
సంస్కృతమూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు గారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము, గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7, తంబు చెట్టి వీధి — జి. టి. మదరాసు.

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 195 MONDAY 18th OCTOBER 1948 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

విజయ సింధూరము
రజస్వల
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు-ఏలూరు

భారతదేశంలోని ఫ్రెంచిభూభాగాల భవిష్యత్తుపై పారిస్‌లో ముఖ్యచర్చలు

అధ్యక్షుడు ఆరియోల్, విదేశాంగ మంత్రి షూమన్‌తో నెహ్రూ సంప్రతింపులు

ఆదివారం విష్నిన్‌స్కీతో సమావేశం

పారిస్, అక్టోబరు 17 : భారత ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఈ రాత్రికి తిరిగి లండను వెళ్తున్నారు. ప్రపంచ రాజకీయవేత్తలతో పరిచయం చేసుకొనుటె పండిట్ నెహ్రూ పారిస్ ఆగమనోద్దేశ్యం. అది పూర్తిగ నెరవేరినది. ఇక్కడున్న మూడు రోజులలోను వారు అగ్రరాజ్య రాజకీయవేత్తల నందరిని కలుసుకొని ప్రస్తుత ప్రపంచ సమస్యలపై దీర్ఘంగా సంభాషించిరి. పారిస్ వచ్చిన రోజునే అమెరికా ప్రభుత్వ కార్యదర్శి జార్జి మార్షలును కలుసుకొనెను.

నిన్న ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్‌తో అర్థగంట, విదేశాంగమంత్రి రాబర్టు షూమనుతో రెండుగంటలకు పైగా సంభాషించిరి. ఈ సమావేశములలో భారత ప్రధాని భారత దేశంలోని ఫ్రెంచి భూభాగములకు సంబంధించిన విషయములను చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ రోజున లండను బయలుదేరి వెళ్ళేముందు సోవియటు విదేశాంగ శాఖ ఉపమంత్రి విషిన్‌స్కీని కలుసుకుంటున్నారు. నిన్న చైనా విదేశాంగమంత్రి డాక్టర్ షీని, ఇతర ఆగ్నేయాసియా రాజ్యప్రతినిధులను కలుసుకున్నారు. లండన్ సమావేశం పూర్తి అయిన తరువాత పండిట్ నెహ్రూ తిరిగి పారిస్ రాగలరు. అపుడు వారు ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశమున ఉపన్యసింపవచ్చును. ఇందు నిమిత్తం సమితి ప్రత్యేక సమావేశం జరుగగలదు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్



భారత ప్రధాని నెహ్రూ

ధరలు నిలకడగా ఉండాలంటే జీతాలు కూడా స్థిరంగావుండాలి

జగజీవన్‌రాం అభిప్రాయం

షిల్లాంగ్, అక్టోబర్ 15: "ధరలు, వ్యాపారలాభాలు నిలకడగా ఉండవలెనంటే జీతాలుకూడా స్థిరంగా ఉండవలెను." అని భారత ప్రభుత్వ కార్మికశాఖా మంత్రి శ్రీ జగజీవన్‌రాం ఈ వేళ అస్సాం వాణిజ్యమండలివారు ఏర్పరచిన సభలో ప్రకటించెను.

"ఆ విధంగా జీతాలను స్థిరపరచటం జరుగుతున్నప్పుడు వివిధ పరిశ్రమలకు వివిధ రకములుగా మారుచుండును కనుక ప్రతి పరిశ్రమనూ పరిశీలించి కనీస వేతనాలను నిర్ణయించుటకై కార్మిక వ్యవహార సలహా సంఘం పూనుకోగలదు. ప్రస్తుతం అన్నిటి ధరలు యెక్కువగా ఉన్నందువల్ల దానికి తగినట్లుగా కరువు భత్యములో యెక్కువ ఇవ్వబడుతున్నది. ధరలను తగ్గించుటకై ప్రభుత్వం కంట్రోల్‌ను పెడుతున్నది కనుక కరువుభత్యం ఎక్కువగా అడిగే అవసరం ఉద్యోగులకు తప్పిపోగలదు.

"ద్రవ్యోల్బణనివారణకై అభివృద్ధి పథకాలను నిలిపివేయవలెననిలేదు. ఆదాయములోనుండి ఆ పథకములకు ఖర్చుపెట్టుటకు బదులు అప్పులు తీసుకుని ఆ ధనముతో వాటిని నిర్వహించవచ్చును."

లాభములలో 100-కి 60 వంతులకన్నా ఎక్కువ ఉద్యోగులకు పంచిపెట్టకూడదని నిర్బంధం ఉన్నదా అని ఒకడు అడుగగా, ఎక్కువ లాభాలను కార్మికులకు పంచిపెడితే ప్రభుత్వానికి సంతోషమేనని ఆయన జవాబిచ్చెను.

ఫ్రెంచి అధ్యక్షుడు ఆరియోల్

అగ్రరాజ్య ప్రముఖులతో నెహ్రూ చర్చలు

పారిస్, అక్టోబరు 16 : భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ, ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడైన విన్సెంట్ ఆరియోల్‌ను నేడు పారిస్‌లో ప్రథమ పర్యాయముగా కలుసుకొనెను. ఇర్వురు రాజకీయవేత్తలు దాదాపు అరగంటసేపు అంతరంగికంగా సంభాషణలు జరుపుకొనిరి.

ఆరియోల్‌తో సమావేశమగుటకు పూర్వము, నెహ్రూ ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్ షూమనును కలుసుకొని ఆయనతో కూడ దీర్ఘంగా సంప్రతింపులు జరిపెను.

అధికారహోదాలో నెహ్రూ పారిస్‌కు రావడం ఇదే మొదలు. నెహ్రూ ఆగమనం ఇక్కడి రాజకీయ వర్గములలో చాలా సంచలనము ఔత్సుక్యము కల్గించినవి.

భారత ప్రధానమంత్రియొక్క తేజస్వంతమైన మానసిక శారీరిక విగ్రహం ఇక్కడి ప్రపంచ రాజకీయవేత్తల మనస్సులపై మాయని ముద్రవేసినది. ఇటువంటి నాయకుడు గల ఇండియా అంతర్జాతీయ వ్యవహారములలో అచిరకాలములోనే ప్రధానమైన పాత్రను వహించక తప్పదని, ఇక్కడకూడా లండన్‌లోవలెనే రాజకీయవేత్తలందరూ ఏకగ్రీవముగా అభిప్రాయపడిరి. పండిట్ నెహ్రూ ఆరియోల్‌తోనూ షూమన్‌తోనూ జరిపిన సంభాషణలు పూర్తిగా అంతరంగికమైనవి. అంగుచేత ఈసంభాషణల వివరములను ఎవ్వరూ బైటపెట్టుటలేదు.

కాని ఇండియాకు ఫ్రాన్సుతోగల చిరకాలమైత్రి గురించీ, ఇండియాలోని ఫ్రెంచి భూభాగముల గురించీ చర్చకేంద్రీకృతమైనదని తెలియుచున్నది. ఇండియా ఫ్రాన్సులమధ్య నెలకొనివున్న సాంస్కృతిక సంబంధములను మరింత సన్నిహితము దృఢతర మొనర్చవలెనని, ఇరువైపులవారు తమ అభీప్సితమును ఒకరికొకరు వెల్లడించుకొనిరని తెలియుచున్నది.

ఫ్రెంచి రిపబ్లిక్ నవ్యభారతదేశంతో అన్యోన్యలాభదాయకమైన స్నేహసంబంధములను ఏర్పాటుచేసుకోగలదని తాను ఆకాంక్షించుచున్నానని, ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు ఆరియోల్ భారత ప్రధానికి హృదయపూర్వకముగా విన్నవించెను.

ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్

2 వ పేజి చూడుడు

కామన్వెల్తుసంబంధాలపై ప్రధానుల ఇష్టాగోష్ఠి సంభాషణలు

ఏటా అధినివేశ ప్రధానామాత్యుల సమావేశం జరగాలని లియాఖత్‌అలీ సూచన

లండను, అక్టోబరు 16: భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈ వారాంతాన పారిసువెళ్లి, అక్కడ జనరల్ అసెంబ్లీ సమావేశమునకు హాజరు అవుతున్న ప్రముఖ ప్రపంచ రాజకీయవేత్తలతో పరిచయం చేసుకుంటూ విసుగు విరామంలేని కార్యక్రమంలో మునిగి ఉండగా, ఇక్కడ లండన్‌లో మిగతా అధినివేశ ప్రధానమంత్రులలో కొందరు ఉన్నతమైన రాజకీయ వ్యవహారములపై ఇష్టాగోష్ఠి సంభాషణలు సాగించుకొనుచున్నారు. మరికొందరు ప్రధానులు తమతమ హోటళ్ళలో ప్రశాంతముగా విశ్రమించుచున్నారు; లేదా బైటికివెళ్లి స్వతంత్రపనులు చూచుకొనుచున్నారు.

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి హెర్బర్ట్ ఇవాట్ ఐక్యరాజ్యసమితి సమావేశములలో పాల్గొనుట ప్రస్తుతమునకు విరమించుకొని, పారిస్‌నుండి లండన్‌కు రేపు తిరిగి రావలెనని యోచించుచున్నాడు. పండిట్ నెహ్రూ, ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ఇవాట్ సోమవారం ప్రొద్దుటిలోగా లండన్‌కు కొంచెం ముందు వెనుకగా తిరిగి వచ్చెదరు.

ఇష్టాగోష్ఠి సంప్రతింపులు

లండన్‌లో అధినివేశ ప్రధానమంత్రుల సమావేశం ప్రారంభమైనిప్పటికి ఆరు రోజులు అయింది; ప్రధానమంత్రులు చిన్న చిన్న బృందాలుగా గుమికూడి, అది భోజనకాలం కానీ సాయంత్రం వాహ్యాళిసమయం కానీ ఎక్కడో ఒకచోట మొత్తానికిఒకర్నొకరుకలుసుకొని తమ పరస్పర సమస్యలపై మనస్సువిప్పి మాట్లాడుకొనుట, ఈ సమావేశంలో ప్రధానంగా గమనార్హమైన విశేషం. అధికారరీత్యా జరిగే సమావేశములలో పాటించవలసిన పటాటోపములను నిర్బంధములను ఇటువంటి ఇష్టాగోష్ఠి సమావేశములలో లెక్కచేయ నవసరంలేదు; నర్మగర్భంగా మాట్లాడవలసిన అవసరంలేకుండా, స్నేహపూర్వకంగా స్వేచ్ఛగా మాట్లాడుకుంటూ ప్రధానమంత్రులు ఈ వ్యక్తిగత సమావేశములలో అనేక సమస్యలను తుష్ణంగా చర్చించుకున్నారు. ఈ ఆరు రోజులనుంచీ, అధినివేశ ప్రధానమంత్రులు ప్రొద్దున లేచిందిమొదలు అర్ధరాత్రి పడుకోబోయేవరకు ఏయే విషయములపై చర్చలు జరిపినదీ దిజ్మాత్రంగానేవెల్లడించబడుతూ వచ్చినది; ఇంతకుమించి వీరి అంతరంగిక చర్చలగురించిన వివరములేవీ అధికారులు బైటికి పొక్కనివ్వడంలేదు. ఆహారము, ఆర్థిక వ్యవహారములు, వాణిజ్యము, రాజ్యాంగసమస్యలు, అంతర్జాతీయ పరిస్థితి చర్చించబడినవనిమాత్రం అధికారులు చెప్పుచున్నారు.

అట్లీతో దక్షిణాఫ్రికా ప్రతినిధి కాలక్షేపం

బ్రిటిషుప్రధాని అట్లీ తన గ్రామనివాసమైన చెకర్స్‌లో ఈ వారాంతం గడుపుతున్నాడు. దక్షిణ ఆఫ్రికాప్రతినిధి ఎరిక్

(2-వ పేజి చూడుడు)

ఆర్. యస్. యస్. పై ఆంక్షతొలగింపు ఆలోచన

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వ లేఖ

నాగపూరు, అక్టోబరు 16 : రాష్ట్రీయ స్వయం సేవక సంఘముపై విధింపబడిన నిషేధమును రద్దుచేయవచ్చునా లేదా, అనువిషయముపై రాష్ట్ర ప్రభుత్వముల అభిప్రాయమును తెలిసికొన గోరుచు కేంద్ర ప్రభుత్వమొక సర్క్యులర్‌ను పంపించెను.

సంఘముపై నిషేధమును తీసివేయవలసిన దనీ, సంఘ నాయక ప్రముఖులు 4 గురు భారత ప్రధాని కొక మెమొరాండమును పంపించిరి.

గవర్నరు- జనరల్‌కు, సర్దార్ పటేల్‌కు, రాజేంద్రప్రసాద్‌కు సూచన పంపబడిన ఈ మెమొరాండంలో సంఘనాయకులు తమ సంఘముపై గాంధీ హత్యానంతరము చేయబడిన ఆరోపణలు నిరాధార మని వాదించిరి. (యు. ప్రె.)

అగ్రరాజ్యాలు సమాధానపడి సుస్థిరశాంతిని నెలకొల్పాలి

బ్రెజిల్ ప్రతినిధిప్రతిపాదనకు సమితి సర్వసభ్య సమావేశామోదం

చెకస్లవేకియా పాత ప్రతినిధి స్థాయిపై పేచీ

పారిస్, అక్టోబర్ 16 : కొద్ది కాలం కిందట జెకోస్లవేకియాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడినప్పుడు, అంత వరకూ ఐక్యరాజ్యసమితిలో జెక్ ప్రతినిధిగా ఉన్న డా॥ పాకనెక్ ఆ ప్రభుత్వమును ప్రతిఘటించెను. అందుచే నూతన జెక్ ప్రభుత్వం అతణ్ణి పదభ్రష్టుణ్ణి చెసినప్పటికి జెక్ ప్రతినిధిగా ఉన్నప్పుడు పాపనెక్‌కు కొన్ని సమితి సంఘాలలో ఇవ్వబడిన సభ్యత్వం రద్దుకాలేదు. ఈ సభ్యత్వాలను రద్దు చేయవలెనని పోలండు చేసిన ప్రతిపాదనను సమితి సర్వ సభ్య సమావేశం ఈ వేళతోసి వేసినది.

జెక్ తీర్మానమును రష్యా, బైలోరుష్యా మొదలైన తూర్పు దేశాలు 6 సమర్థించినవి కాని బ్రిటన్, అమెరికాలు ప్రతిఘటించి, పాపనెక్ వ్యక్తిగత ప్రతిభనుపట్టి ఆ సంఘములలో సభ్యత్వం ఇవ్వబడినదని వాదించినవి. ఓటుకుపెట్టగా తీర్మానమునకు అనుకూలంగా 6 వోట్లు ప్రతికూలంగా 30 వోట్లు వచ్చినవి. ఇదివరకు సమితి బడ్జటరీ కమిటీలో జెకోస్లవేకియా ఇదే ప్రతిపాదన చేయగా అప్పుడు అనుకూలంగా 6, ప్రతికూలంగా 25 వోట్లువచ్చి వీగిపోయినది.

పోలండు తీర్మానాన్ని సమర్థించిన బైలో రుష్యనుప్రతినిధి 'పాపనెక్ తన దేశానికి ద్రోహిగా మారెనుకనుక అతణ్ణి తొలగించవలెను' అని వాదించెను.

అగ్రరాజ్యాలు తమ విభేదాలపై సమాధానం కుదుర్చుకొని స్థిరంగా శాంతిని నెలకొల్పమని విజ్ఞప్తిచేస్తూ బ్రెజిల్ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరుపుటకు సమితి ఏకగ్రీవంగా అంగీకరించి దానిని రాజకీయ సంఘమునకు ఉదహరించినది.

సమావేశాలకు ప్రేక్షకులు

ఈమధ్య అఖిల అమెరికా సమావేశంలో ఏర్పడిన అమెరికా దేశాల సంస్థ యొక్క ప్రధాన కార్యదర్శిని ప్రేక్షకునిగా ఆహ్వానించుటకు సమితి అనంతరం నిర్ణయించినది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 34 దేశాలు, ప్రతికూలంగా 6 దేశాలు వోటుచేసినవి. 2 దేశాలు వోటు చేయలేదు. సోవియట్ ప్రతినిధి ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ ప్రేక్షకులుగా ప్రత్యేకంగా ఆహ్వానించే అంశం సమితి ప్రణాళికలో లేదనీ, సమితి సమావేశాలకు ఎవరైనా హాజరు కావచ్చుననీ అన్నాడు.

ఈజిప్టు ప్రతినిధి ప్రతిపాదనను సమర్థిస్తూ ఈ ప్రతిపాదనవలన ప్రేక్షకులుగా సమితి ఆహ్వానించుటకు ఒక ప్రారంభం జరుగుతున్నదనీ, ఈ ప్రాతిపదికను అనుసరించి తరువాత అరబ్‌లీగ్ కార్యదర్శిని కూడా ఆహ్వానించవచ్చుననీ అన్నాడు.

దీని అనంతరం సర్వసభ్య సమావేశం ముగిసినది.

ఆస్ట్రేలియాలో కొత్త ప్రభుత్వ భవనములు

ఆటంబాంబు ధాటికి నిలిచేటట్లుగా నిర్మాణము

బ్రిస్‌బేన్, అక్టోబరు 16 : ఆస్ట్రేలియాలో ఇక కట్టబోయే ప్రభుత్వ భవనములన్నియూ ఆటంబాంబుధాటికి నిలిచేటట్లు గానిర్మింపబడవలెనని ఆస్ట్రేలియా ప్రభుత్వము నిర్ణయించినది. నగాసకీ, హిరోషిమాయందు చేసిన పరిశీలనలనుబట్టి రక్షణ కాన్సిలు అధికారులు ప్రభుత్వభవనముల నిర్మాణమునకు పథకములను వ్రాసిరి. ఇక్కడ కొత్తగాకట్టిన పోస్టాఫీసులో ఆటంబాంబు పేలుడువల్ల కలిగే అదుపునకు క్రాపుదలగా రక్షణస్థానములు ఏర్పాటుచేయబడుచున్నవి. ఈరక్షణ స్థానము 40 అడుగులలోతున కొండరాతితో నిర్మింపబడినది. శాంతిసమయములో ఇదిమోటారు పెడ్డుగా ఉపయోగించబడును. ఈ పోస్టాఫీసులో కొయ్యతో సంబంధించిన కట్టడ భాగములు తొలగింపబడి సిమెంటు కట్టడములు ఏర్పాటుచేయబడుచున్నవి. బయటి ద్వారబంధములకు కంచు ఎక్కువగా ఉపయోగింపబడుచున్నది.

వస్త్రముల ఎగుమతి కంట్రోలు

ఇండియా ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, అక్టోబరు16:ఇండియా ప్రభుత్వము యీక్రింది రీతిగా ప్రకటించెను. భారతదేశమునుండి వస్త్రములను ఎగుమతి చేయువారికి ఎగుమతుల డిప్యూటీ కంట్రోలరుగాని, ఆయారేవులలో ఉండెడి ఎగుమతి వర్తకపు కంట్రోలర్సుగాని, "ఎ" గుర్తు ఫారములను జారీచేయుదురు. అట్టి ఫారములు కలవారికి మాత్రమే బట్టల మిల్లుల ఆసాములు తమ మిల్లు గుడ్డనుగాని, నూలుగాని ఎగుమతి రవాణానిమిత్తము అమ్మవచ్చును. తదితరులకు ఎగుమతి నిమిత్తపై అమ్మరాదు. ఇదివరలో టోకుఎగుమతిదారుగ ఆనబడే ఒక వర్గమువారు ఉండేవారు అట్టి వర్గమిప్పుడు రద్దుచేయబడినది. కనుక మిల్లు ఆసాములు తమకిష్టమైన వారికి తమ వస్త్రములను అమ్మవచ్చును.

"పాక్షిక అస్త్ర విసర్జనవల్ల ప్రపంచ శాంతిభద్రతలకువిఘాతమేర్పడును"

సమితి రాజకీయోపసంఘంలో రష్యా ప్రతిపాదనపై చైనా, ఫ్రాన్సు ప్రతినిధుల విమర్శ

పారిస్, అక్టోబరు 16: సాయుధ సేనలను తగ్గించే విషయం ఆలోచించుటకు నియమించబడిన సమితి రాజకీయ ఉపసంఘంలో చైనా ప్రతినిధి డా॥ టింగ్ఫు, ఎఫ్. ట్సియాంగ్ ఇట్లు ఉపన్యసించెను: "అగ్రరాజ్య పంచకం తమ సాయుధ సేనలను 3 వ వంతు తగ్గించుకోవలెనని రష్యా చేసిన ప్రతిపాదనకు చైనా వ్యతిరేకించుచున్నది. చైనాలోని కమ్యూనిస్టులకు సహాయపడడానికి ఈ ప్రతిపాదన ఉపయోగించగలదు. నేడు ప్రపంచం యావత్తు యాకులితమైయున్నది; ఇట్టి పరిస్థితిలో సైన్యములను తగ్గించుట కష్టసాధ్యమగుటయేగాక చాల ప్రమాదకరము కూడా అగును.

"ఐక్యరాజ్యసమితి ప్రణాళికలో ఆశించిన పద్ధతినే గనుక భద్రతామండలిపని చేయుచూ ఉన్నట్లయితే, నేడు ప్రపంచ వాతావరణం ఇంత అధ్వాన్నముగా ఉండెడిదికాదు. అన్యోన్య విశ్వాసమే అంతర్జాతీయ సైన్యములయొక్క పాత్రను వహించియుండెడిది. ఆయుధ విసర్జనకు మార్గం ఏర్పడవలెనంటే, ముందు ప్రపంచంలో పరస్పర విశ్వాసమును పునరుద్ధరించవలెను."

ఆయుధములను 3 వ వంతు తగ్గించవలెనన్న ప్రతిపాదనయొక్క అసలు అర్థం ఏమిటో తనకు బోధపడుటలేదని ట్సియాంగ్ అనెను. "ఏ రకాల ఆయుధములను 3 వ వంతు తగ్గించవలెనో, ఏయే నిష్పత్తిలో వివిధ సైనికశాఖల సంఖ్యాబలగమును ఉంచవలెనో ఈ ప్రతిపాదన నిష్కర్షగా నిర్దేశించుటలేదు. మొత్తం పరిమాణంతో నిమిత్తంలేకుండా, అన్ని రకాల ఆయుధములను అన్ని సైనికశాఖలను 3 వ వంతు తగ్గించివేయవలెనని రష్యా కోరుతున్నదేమో నాకు తెలియదు. సాయుధ కమ్యూనిస్టుల తిరుగుబాటును అణచివేయుటకై, చైనాప్రజలు నేడు తీవ్రమైన పోరాటం సాగించుచున్నారు.

"ఒకరి పీకలను ఒకరు తురిమివేసుకొనవలెనని చైనీయులు అంతగా కృతనిశ్చయులై ఉన్నట్లయితే, అందుకు తమ అభ్యంతర మేమీలేదనీ, అది వారి అంతర్గిక వ్యవహారమనీ, విషిన్స్కి మాటల సందర్భంలో అన్నాడు; ఇది చాలా చక్కని వక్రత్వమనుటలో సందేహము లేదు. కాని, మా సమస్యల నది పరిష్కరించదు. ప్రపంచంలోని వివిధ దేశములు తమ సైన్యములను 5 వ వంతుకు తగ్గించివేసుకొనవలెనని చైనా యుద్ధానికి

2 వ పేజి చూడుడు

వచ్చేసంవత్సరంఆఖరులోగా నూతన రాజ్యాంగాన్నిఅనుసరించిఎన్నికలు

పరిషత్తు నవంబరు సమావేశంలో స్వతంత్ర భారతరాజ్యాంగం ఆమోదింపబడవచ్చు

న్యూఢిల్లీ, అక్టోబరు 16 : నూతన రాజ్యాంగము క్రింద జరుగవలసిన ఎన్నికలకు అవసరమైన ఓటర్ల జాబితా 1949 మార్చికి పూర్తి కాగలదని అనుకొనుచున్నారు. పాకిస్థానునుండి ఇండియాకు వచ్చిన ఉద్యోగులు ఓటర్లుగా చేరుటకు వీలగునట్లు నిబంధనలను సవరించుటకు పరిషత్తు కార్యాలయము ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. ఇలాంటి ఉద్యోగులు అనేకమంది యున్నారు. 1949 సం॥ము నవంబరు డిశెంబరుకు నూతన రాజ్యాంగము క్రింద ఎన్నికలు జరుగవచ్చునని అనుకొనుచున్నారు. ఇప్పటి కార్యక్రమమునుబట్టి వచ్చే సమావేశములో పరిషత్తు నూతన రాజ్యాంగము ఆమోదింపబడునన్నీ అపుడే రాజ్యాంగము యెప్పుడు అమలులోకి రాగలదీనిర్ణయింపబడుననీ అనుకొనుచున్నారు.

గవర్నరు జనరలు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: ఈ నెల 21 న బయలుదేరి గవర్నరుజనరలు రాజగోపాలాచారిగారు సంస్థానములందు పర్యటించి, 26 నకు ఢిల్లీకి తిరిగి వచ్చెదరు.

మఖన్‌సింగ్ ఎరెస్టు

బొంబాయి, అక్టోబరు 16 : తూర్పు ఆఫ్రికా లేబరు ట్రేడ్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి మఖన్‌సింగ్ ఎరెస్టు చేయబడి నిర్బంధమున నుంచబడినట్లును, ఆయనకు దేశాంతరవాసము విధించబడుచున్నట్లును సైరోలీనుండి వార్తవచ్చినది.

అవరెల్ హారిమన్‌తో అమెరికా సహాయం పొందుతున్న రాజ్యాల చర్చ

పారిస్, అక్టోబరు 16 : మార్షల్ పథకము నంగీకరించిన 18 యూరపియన్ దేశాలు, తమ అన్యోన్య ఆర్థిక సహకార కార్యక్రమమును నేడు అమెరికన్ సంచార రాయబారి ఎవరెల్ హారిమన్‌కు తెలియ జేసినవి.

1948 జూలైనుండి 1949 జూన్ వరకు గల మొదటి సంవత్సరములో తామే విధముగా అమెరికన్ ఆర్థిక సహాయము ద్వారా తమతమ పరిశ్రమలను, ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించు కొనదలచి రోవారు హారిమన్‌కు నివేదించిరి. రాబోయే 9 నెలలలో వారు డాలరు దిగుమతులను తగ్గించుకొనుట, ముఖ్య పారిశ్రామిక పదార్థముల నధికముగా ఉత్పత్తి చేయుట, యూరప్ దేశాలలో ఒక దాని కొక దానికి మధ్య నున్న వ్యాపార నిబంధనలను రద్దుచేసి వేయుట, మున్నగు చర్యల ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యమును, అనగా అమెరికాపై ఆధారపడి యుండ నక్కర లేని స్థితిని సంపాదించు కొందుటకు

రష్యాలో ప్రజల బానిసత్వం

బ్రిటిషు ఆరోపణకు సోవియట్ సమాధానం

పారిస్, అక్టోబరు 16 "రష్యా సోషలిస్టుమైన బానిస సైన్యాన్ని పోషించుచున్నదని నిన్న ఐక్యరాజ్య సమితి రాజకీయ సంఘ సమావేశంలో బ్రిటిషు ప్రతినిధి కైస్టు లోపస్ మెహ్యూ చేసిన ఆరోపణ తుచ్ఛాభిప్రాయములద్వారా లభించిన సమాచారమును ఆధారంగా పెట్టుకొని చేసిన నిందారోపణ" అని సోవియట్ యూనియన్ ప్రతినిధి అలెక్సాండర్ లోవ్ ప్రకటించెను.

మెహ్యూ ఆరోపణకు ఆధారములలో "సోవియట్ కార్మికుల" పై డేవిడ్ డాలిన్ వ్రాసిన పుస్తకం ఒకటని యీ పుస్తకములో దుష్ట సంకల్పములు చాలా ఉన్నవని లోవ్ అనెను.

మెహ్యూ ఆరోపణ నిజమే అయినట్లయిన, ప్రజల అండలేకుండా హిట్లర్ దురాక్రమణపై సోవియట్ రష్యా ఆఖండ విజయమునెట్లు సాధించగలిగియుండెడిది. దీనికి మెహ్యూ యేమి సమాధానమివ్వగలరు. నైతికంగాను, రాజకీయంగాను సోవియట్ యూనియన్‌లో ఉన్న ఐక్యతను, మెహ్యూ అవగాహన చేసుకోలేక పోయెను.

బ్రిటిష్ ప్రతినిధి ఆరోపణ

పారిస్, అక్టోబరు 15 సోవియట్ ప్రభుత్వం తన ప్రజలలో ఒక వర్గమును బానిసలుగా తయారుచేసి వారిచేత బలాత్కారంగా ఈడిగం చేయించుకొనుచున్నదని, బ్రిటిషు విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి క్రిస్టోఫర్ మేహ్యూ నేడు ఐక్యరాజ్య సమితి సోషల్ కమిటీలో రష్యాపై ఆరోపణ చేసెను. వలసరాజ్యములలోని ప్రజలచేత బ్రిటన్ కార్యం చేయించుకొని వారి రక్తమాంసాలను కాల్చి పిప్పిచేయుచున్నదని రష్యా చేసిన అభియోగానికి ఇది బ్రిటిష్ ప్రతినిధి సమాధానం.

అనేకమంది సోవియట్ కార్మికులు ఆర్థికలేమితో దుర్భర దీనావస్థలో మగ్గిపోతున్నట్లు తనవద్ద సాక్ష్యం ఉన్నదనీ, కోటిమంది కార్మికులచేత రష్యా నిర్బంధంగా పనిచేయించుకుంటున్నదనీ, పీటర్స్‌బర్గ్‌లో స్వర్గం స్థాపించెదనని రష్యా చెప్పుకొన్న గొప్పలు తుష్కప్రగల్భాలేనని తేలుతున్నదనీ, బ్రిటిషు ప్రతినిధి అనెను.

చిన్నీపై కమ్యూనిస్టు ఉధృతం

ముక్టెన్‌లో చాంగ్‌కైషేక్

నాన్కింగ్, అక్టోబర్ 16 మంచూరియా చైనామార్గంలో కిలకపట్టణం చించౌను తమ గుప్పిటిలోఉంచుకున్న కమ్యూనిస్టుసైన్యాలు ఆ ప్రాంతంలో ప్రభుత్వం చేతిలోఉన్న ఆఖరిస్థావరం చిన్నీపైకి చెడ్డ ఎత్తున విజృంభించినవి. చిన్నీ చించౌకు వాయువుదిశగా 20 మైళ్ల దూరంలోఉన్నది. ఆపనపు సైన్యాలను విమానాల్లో దించటానికి ప్రభుత్వసేనలు ఇక్కడి త్వరత్వరగా ఒక విమానాశ్రయం నెలకొల్పినది.

చిన్నీని కమ్యూనిస్టులు పట్టుకుంటే మంచూరియా చైనామార్గంతో వారి స్వాధీనమవుతుంది. అంతేకాక మంచూరియాంతా అక్కడనుండి ఆక్రమించుకోవలెనని చైనాప్రభుత్వం వేస్తున్న పథకాలన్నిటికి అది గొడ్డలిపెట్టుగా పరిణమించగలదు. జనరల్ లిన్‌పియావో నాయకత్వంలో కమ్యూనిస్టు సైన్యాలు అప్పుడు సులభంగా ఉత్తర చైనామీదికి దూకగలవు.

చిన్నీ దగ్గరకు ఉత్తర దక్షిణాల నుండి ప్రభుత్వసేనలు వెడుతున్నవని ప్రభుత్వార్థాలు తెలియజేస్తున్నవి.

10 వేలమంది కమ్యూనిస్టు సైనికులు హతం

చైనాఅధ్యక్షుడు మార్షల్ చాంగ్‌కైషేక్, దక్షిణ మంచూరియాలో ఏకైక ప్రభుత్వ స్థావరమున్నట్లు వార్త వచ్చినది. నిన్న మధ్యాహ్నం అతడు విమానంలో బయలుదేరిన తరువాత అతడు ఎక్కడఉన్నదీ తెలియటానికి ఇదే మొదలు.

పీకింగ్ యువాన్ నైలు మార్గంమీద పీకింగ్, కల్గన్ మధ్య ఒక పెద్ద పోరాటంలో కమ్యూనిస్టులు ఓడిపోయినారనీ, 10 వేలమంది మరణించారనీ ఉత్తర చైనా ప్రభుత్వసేనాని జనరల్ ఫూతోయీ ప్రకటించెను.

పాంగ్, క్యాంపస్, హోనాన్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో పెద్ద కమ్యూనిస్టుదాడి గతకొత్తగా మొదలు గేరుచున్నది. ముఖ్యమైన లంగాహాన్ రైలు మార్గంమీదఉన్న సూచే, పంగ్ పాలు ఆక్రమించుకొనుటకై కమ్యూనిస్టులు ప్రయత్నించుచున్నారు. ప్రస్తుతం సూచే పోర్టు చైనాలో ప్రభుత్వకేంద్రం.

కామన్వెల్తు ప్రధానుల ఇష్టాగోష్ఠి చర్చలు

1 వ పేజీ తరువాయి

ఆ అట్లీ అతిథిగా ఇక్కడనే బసచేయుచున్నాడు.

సింహళ ప్రధాన మంత్రి డి. ఎస్. సేనానాయకే ఇంతవరకు తోటి ప్రధానులతో ప్రత్యేకంగా అంతరంగిక సంభాషణలు ఏవీ జరపలేదు. సమావేశం సాధారణంగా ఒడుదుడుకులు లేకుండా సాగిపోతున్నదని సేనానాయకే గారు చెప్పెను. సర్వసభ్య సమావేశములు సోమవారం ప్రొద్దున తిరిగి ప్రారంభం అనుమంగళవారంనాడు బెవిన్ తన అంతర్జాతీయ వ్యవహార సమీక్షను మళ్లీ సాగించును ఈసారి నెయ్యూయే సమీక్షలో బెర్లిన్ ప్రస్తావనకూడా వస్తుంది. మధ్యప్రాచ్యం మూరసన్నిహిత ప్రాచ్య ముల వ్యవహారములను చర్చించడం లోగడనే పూర్తి అయినది. పోటీ, రక్షణకు సంబంధించిన సమస్యలు అంతరంగిక సమావేశములలో ఇదివరకే అనేక పర్యాయములు కూలంకషంగా తర్కింపబడినవి. కాని మళ్లీ బుధవారంనాడు సర్వసభ్యసమావేశంలో కూడా ఈ వ్యవహారం చర్చకు వస్తుంది. బ్రిటిషు రక్షణసంఘ అధ్యక్షుడోదాలో అట్లీ రక్షణ వ్యవహారములపై నివేదిక ఉపద్రవించును. అలు పిమ్మట, అంతిమ సర్వసభ్య సమావేశం జరిగేవరకు, ప్రధాన మంత్రులు మళ్లీ తెరవెనుకకు అంతర్ధానమైపోయి, అంతరంగిక సంభాషణలలో నిమగ్నులై ఉందురు

అధినివేశ ప్రధానుల వార్షిక సమావేశాలు

పాకిస్తాన్ ప్రధానిలియాకతాలీ ఖాన్‌గారి సూచనలు

లండన్, అక్టోబరు 16. లండనులో జరుగుచున్నట్టి బ్రిటిష్ అధినివేశ రాజ్యాల ప్రధానమంత్రుల సభకు హాజరైన పాకిస్తాను ప్రధాన మంత్రియగు లియాకతాలీ ఖానుగారు లండనులో రాయిటరు ప్రతినిధితో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి: బ్రిటిష్ అధినివేశ రాజ్యాల ప్రధాన మంత్రుల సమావేశము ఏటేట జరుగుచుండుట ఉత్తమము ఆయా అధినివేశ రాజ్యాల ముఖ్యపట్టణములందు వరుస క్రమముగా ఏటేట యీ సమావేశములు జరుగుచుండవలెను. లేదా 2 సం॥ కొకసారిగాని, 3 ఏండ్లకొకసారిగాని యీసమావేశములు నిత్యవిధిగా జరుగవలెను.

అధినివేశ రాజ్యములయొక్క రాజ్యాంగపద్ధతిలో ఎవిధమైన మార్పులు సూచింపబడెనో వాటిని గూర్చి ఇంకా సభ జరుగనున్నయీ సమయములో నేను వ్యాఖ్యానించదలచలేదు. గత 6 దినముల నుండియు బ్రిటిష్ కామన్వెల్తుసభ జరుగుచున్నది. ఈ సభ చాలా స్నేహభావంతో జరుగుచున్నది. చర్చించవలసిన వివిధ వ్యవహార సమస్యలను నిష్కపటంగా మనస్సు విప్పి మాట్లాడుకొనుచున్నాము. బ్రిటిషు కామన్వెల్తు ద్వారా ప్రపంచ శాంతిని నెలకొల్పుటకు చాలా అవకాశములున్నవి. జార్జిరాజుగారు సెలవిచ్చినట్లుగా ఈఅధినివేశరాజ్యాలకూటము ఒక సహోదర ప్రజానీకముల కూటమని చెప్పదగును. ఈ అధినివేశ రాజ్యములన్నియు ఒక్కటే విధమగు ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానములకలవై యున్నవి. 50 కోట్ల జనసంఖ్యగల యీ అధినివేశరాజ్యాలకూటము సమష్టిగా వ్యవహరించి ప్రపంచ శాంతిని కాపాడి, లోకాభ్యుదయమునకు ప్రజాసామ్యపు సూత్రములు ననుసరించి కృషి చేయుటకు సమర్థమైనదిగా నూతనముగా ఏర్పడిన యూనియనీయ అధినివేశ రాజ్యమునకు ప్రధానమంత్రినై ఇంగ్లాండుకు నేను విచ్చేయుట కిదియే మొదటిపర్యాయము. పాకిస్తాను యొక్క మాపబడిన సద్భావము నా మనస్సునాకర్షించినది. ఇక్కడికు నేను వచ్చి అనేక సభోదాలలో ఉన్నవారిని కలిసికొని మాట్లాడతిని. వారందరును వారి పాకిస్తాను యెడల ఆదరణాభిమానమును చూపించిరి. ఇట్టి అభిమానములన్నీ అధినివేశ రాజ్యాల సమష్టి లక్ష్యమును సాధించుటకు పిలగుచు బ్రిటిషు ప్రధానమంత్రి మండలములో సెప్టెంబరు 10 నుండి 17 వరకు జరగనుంటే అధినివేశ ప్రధానుల మహాసభకు నేను హాజరగుటయే గాక, బ్రిటిషు ప్రధాని అట్లీగారితోను, బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్‌తోను బ్రిటిషు సైనికశాఖామంత్రి అలెగ్జాండర్‌తోను ఆర్థికమంత్రి క్రిప్స్‌తోను కామన్వెల్తు వ్యవహారాలమంత్రి శాఖ కార్యదర్శి నోయల్ బేకర్‌తోను ఆహారశాఖామంత్రి జాన్ స్ట్రాచీతోను స్వయంగా కలిసికొని, అంతరంగికంగా సంభాషితిని యంత్రసామగ్రులను ఎక్కువగా కొనుగోలు చేయుటకు సమర్థమైనదిగా విషయమును ప్రస్తావించుటకు ఇంగ్లాండు మార్గంమీదఉన్న సూచే, పంగ్ పాలు అక్రమించుకొనుటకై కమ్యూనిస్టులు ప్రయత్నించుచున్నారు. బ్రిటిషు రక్షణశాఖ ప్రధానకార్యాలయాలు కెనాల్ మండలంలో ఇక్కడ అమెరికాలని ఆయన చెప్పెను.

నల్గొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టుల 'ఆగడము'

ప్రభుత్వానికి, కాంగ్రెస్‌వారికి కాళేశ్వరరావుగారి హెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 16: నిజాం నవాబు భారత ప్రభుత్వమునకు దాసోహమన్న దరిమిలాను నల్గొండ, వరంగల్ జిల్లాలలోను, భారత సరిహద్దులలోను కమ్యూనిస్టుల 'ఆగడం' చాలా అధికమయినదని, నల్గొండ తాలూకాలోనే గత మూడు వారములలో కమ్యూనిస్టులు 9 మంది కాంగ్రెస్‌వారిని హత్య చేసిరని, అనుదినము రాజకీయ ప్రతికక్షుల హత్యలు, గృహదహనములు, ఆస్తి దోపిడీలు జరుగుచున్నవని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రకటించుచున్నారు.

శ్రీ కాళేశ్వరరావుగారు శ్రీ ప్రకాశం పంతులుగారితో కలసి మూడురోజులు నల్గొండ, వరంగల్లు జిల్లాలలోనూ, తమ్మెక్కరే వరంగల్లు జిల్లాలో మరొక రోజునూ పర్యటనచేసి వచ్చిరి. ఆ సందర్భములో కమ్యూనిస్టుల కార్యకలాపాల గురించి తమకు తెలియవచ్చిన అంశములను ఈ ప్రకటనలో ఇట్లు తెలుపుచున్నారు:

నల్గొండ జిల్లాలో అనేక గ్రామములలో కాస్తకరకళ లాడుచుండిన ప్రతిఇల్లు ధ్వంసమొనర్చబడెను. తెలంగాణా కమ్యూనిస్టులు భారత ప్రాంత ఆంధ్ర కమ్యూనిస్టులు కలిసికొని మునగాల పరగణాలోని గ్రామములపై ప్రతిరోజూ కమ్యూనిస్టు దాడులు జరుగుచున్నవి. వారి వద్ద సరికొత్తి ఆయుధములున్నవి. రోజూ రెండుగంటలసేపు నేను మాట్లాడితిని. దక్షిణాఫ్రికా సమస్యలగూర్చి, అయిక్యరాజ్య సమితిలో జరుగనున్న చర్చల గురించి ఆయనతో మాటలాడితిని. బ్రిటిషు కామన్వెల్తుయొక్క యుద్ధతంత్ర వ్యూహములందు పాకిస్తాన్ ఏ విధముగా లోప్పడదలంచి యున్నదో ఇప్పుడు నేను చెప్పలేనుచుంటిని. పాకిస్తాను కొత్తగా ఏర్పడినరాజ్యం. ఇతరదేశాలలోని ఉత్తమ విషయములను అన్నింటిని మేము స్వీకరించి అనుకరింపదలంచి యున్నాము. కొత్తగా ఏర్పడిన రాజ్యమునకు కొన్ని అసౌకర్యములు చిక్కులు ఉండిన విధంగానే విశిష్ట సదుపాయ లాభములు కూడా కలవు. ఎందువల్లననగా కొత్తగా ఏర్పడిన రాజ్యమునకు పూర్వాచార సంప్రదాయముల బంధనములేదు. పాతపద్ధతులకు కట్టుబడి యుండవలెనను అభిమానభావము ఒక విధముగా పురోభివృద్ధి ప్రతిబంధకము కాగలదు.

పాలస్తీనా రాజ్యమును అరబ్బురాజ్యంగానే మేము భావించుచున్నాము అది అరబ్బులకు చెందిన రాజ్యమే. కనుక పాలస్తీనాను రెండుగా విభజించి అక్కడ యూదులకు రాజ్యము కూడా ఏర్పాటుచేయుట ధర్మవిరుద్ధము, అక్రమము.

లియాకతాలీఖానుగారి భార్య లండను నందలి ప్రజాసేవాసంస్థలను ఆస్పత్రులను సందర్శించుచున్నది. ప్రస్తుతము లియాకతాలీఖానుగారు బ్రాడ్లైన్ హోటలులో బసచేయుయున్నారు. 1946 సం॥ డిసెంబరు మాసములో మహమ్మదాలీ జిన్నాగారు లండను వచ్చినప్పుడు ఈ హోటలులోనే యీ గదిలోనే బసచేసిరి దీని ప్రక్కగదిలోనే పాకిస్తాను విదేశాంగ మంత్రి జఫ్రుల్లాఖానుగారు బసచేసి యున్నారు. లియాకతాలీఖానుగారు అక్టోబరు 27 తేదీని లండనునుండి బయలుదేరి కరాచీకి వెళ్లెదరు. త్రోవలో వ్యాపారసంబంధమందు దిగి అక్కడ జరుగుచున్న ఐక్యరాజ్యసమితి సమావేశమునకు వెళ్లెదరు. లియాకతాలీఖానుగారు కరాచీకి వచ్చునప్పుడు త్రోవలో కొయిట్టా వద్దనుండు ఆగెదరు.

అమెరికను విద్యావేత్త సూచన

న్యూయార్కు, అక్టోబరు 16: అమెరికా తిరిగి బ్రిటిషు అధినివేశములందు చేరవలెనని మోక్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు సిరిల్ హార్సు అనే ఆయన తానిచ్చిన గ్రంథకోపన్యాసములో సూచించెను

యూరోపునందేగాక, ప్రపంచమంతటను ప్రజాస్వామ్యమునకు ప్రమాదము వెల్లిపట్టిన నాగ్రామ్యవాదము వల్ల వచ్చినయాపత్తులలోని రెండవ ప్రమాదము ఏమనకుండా నిలుపవెట్టిన బ్రిటిషు కామన్వెల్తు ఖిలియుతే కనుక అమెరికాలని ఆయన చెప్పెను.

పారిస్‌లో నెహ్రూ చర్చలు

1 వ పేజీ తరువాయి

మామన్ నెహ్రూతో జరిపిన సంభాషణలలో, ప్రస్తుత యూరోపియన్ రాజకీయ వ్యవహారములపై ప్రాన్సు అవలంబించుచున్న వైఖరిని గురించి దిఙ్మాత్రంగా ప్రస్తావించెనని తెలియుచున్నది ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి అయిన సర్ గిరిజాశంకర్ బాజ్పాయ్‌గారుకూడా ఆరియోల్‌తోనూ మామన్‌తోనూ జరిగిన సమావేశములలో పాల్గొనెను. పండిట్ నెహ్రూ ఇవాళ క్రిల్లన్ హోటలులో అమెరికా ప్రతినిధివర్గనాయకుడైన వారెన్ ఆస్టిన్‌తోకలిసి మధ్యాహ్న భోజనము చేసెను.

ప్రపంచ రాజకీయవేత్తలతో వ్యక్తిగతంగా పరిచయం చేసుకోడమే నెహ్రూ రాకలో ప్రధానోద్దేశ్యం అని తెలియుచున్నది.

పారిసులో నెహ్రూ కార్యక్రమమునకు ఇంతకన్న భిన్నమైన అర్థంగాని ప్రత్యేకమయిన ప్రాధాన్యంగాని కల్పించడానికి వీలులేదు.

పండిట్ నెహ్రూ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఉపన్యసించనని ఇవాళ ప్రొద్దున ఇక్కడ పుట్టిన ఒక వదంతి ఐక్యరాజ్యసమితి ప్రతినిధివర్గములలో చాలా ఔత్సుక్యమును రేకెత్తించెను కాని నెహ్రూ జనరల్ అసెంబ్లీ వైపే ఇవాళ రాలేదు. వచ్చేవారం నెహ్రూ పారిస్‌కు మళ్లీ రానున్నాడు. జనరల్ అసెంబ్లీని సందర్శించడం నెహ్రూ వచ్చేసారికి వాయిదా వేసుకున్నాడని తెలియుచున్నది. నెహ్రూ వచ్చేవారం జనరల్ అసెంబ్లీని సందర్శించడానికి వచ్చినప్పుడు, ఆయన ఉపన్యాసమును వినుటకు ప్రతినిధులందరూ ప్రత్యేకంగా సమావేశమగుదురని తెలియుచున్నది. పారిస్‌లో మకాము పండిట్ నెహ్రూకు చాలా ఉత్సాహజనకంగా ఉన్నది. లండన్‌కు వచ్చిన దగ్గరనుంచీ ఆయనకు ఎక్కడా ఒక్క నిముషమైనా తీరిక లేదు; ఇప్పుడు ఆ కార్యభారం కొంత తగ్గి, విశ్రాంతి తీసుకొనుటకు అవకాశం చిక్కింది. పండిట్ నెహ్రూ ఇవాళ అపరాహ్ణం సోదరి విజయలక్ష్మి పండిట్‌ను, ఆమె కూతుర్లను వెంటబెట్టుకొని కారులో కొద్దిదూరం వాహ్యాళికి వెళ్లెను. అటు పిమ్మట ఇండియా ప్రతినిధివర్గం ఏర్పాటు చేసిన విందుకు నెహ్రూ విచ్చేసెను.

పండిట్ నెహ్రూ ఇవాళ సాయంత్రం చైనా రాయబార కార్యాలయంలో చైనా ప్రభుత్వ విదేశాంగమంత్రితో కలిసి విందారగింతురు. రేపు లేచినదిమొదలు ప్రొద్దు గూకేవరకు, నెహ్రూకు తీరికలేని కార్యక్రమం ఉన్నది నెహ్రూ రేపు ప్రొద్దున రష్యన్ బాయబార కార్యాలయంలో సోవియట్ సహాయ విదేశాంగమంత్రి అయిన ఆండ్రీ విషిన్‌స్కీని కలుసుకొనును; ఈ సమావేశం అందరివ్యక్తిని ప్రబలంగా ఆకర్షించుచున్నది. విషిన్‌స్కీతో సమావేశం అయినతర్వాత ఐక్యరాజ్యసమితి కార్యదర్శి అయిన ట్రిగ్వీలై, ఫ్రాంక్లిన్ రూజ్వెల్టు సతితోకలిసి నెహ్రూ భోజనంచేయును.

శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఆసియా దేశముల విదేశాంగ మంత్రులకందరికీ రేపు అపరాహ్ణం జార్జి హోటలులో విందు చేయును. పండిట్ నెహ్రూ రేపు డా॥ జె. హెచ్. భాభా, సర్ శాంతిస్వరూప భట్నాగర్, డా॥ ఎస్. కృష్ణన్ మొదలైన ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞులను కూడా కలుసుకొనును.

నెహ్రూ రేపు సాయంత్రంలోగా లండన్‌కు తిరిగి రావలెనని ఉద్దేశ్యం పెట్టుకున్నాడు. కాని ఆయన కార్యక్రమ వివరములేవీ ఇంతవరకు ప్రకటించబడ లేదు. సోమవారం ప్రొద్దున లండన్‌లో పునఃప్రారంభం కానున్న అధినివేశ ప్రధాన మంత్రుల సర్వసభ్య సమావేశమునకు ఎలా స్థానా అందుకోవలెనని నెహ్రూ ఆతురపడుచున్నాడు

రాత్రికి లండన్ ప్రయాణం

పారిస్, అక్టోబరు 17 రష్యా సహాయ విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ, ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలై, రూజ్వెల్టు సతి, ఈ ముగ్గురితోనూ సంభాషణలు పూర్తిచేసుకొన్నతరువాత పండిట్ నెహ్రూ ఇవాళ రాత్రి ఒక ప్రత్యేక విమానంలో పారిస్‌నుంచి లండన్‌కు తిరిగి వెళ్ళవలెనని ఉద్దేశించుచున్నాడు అధినివేశ ప్రధాన మంత్రుల సమావేశం సమాప్తంఅయిన వెంటనే పారిస్‌కు తిరిగి వచ్చి, ఇండియాకు తక్షణమే బయలుదేరి పోవలసిన అర్జెంటు పని ఏమీలేకపోయినట్లయితే, పారిస్‌లోనే నవంబరు 1 వ తేదీదాకా ఆగుమాయేయవలెనని పండిట్ నెహ్రూ యోచించుచున్నాడు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ, పండిట్ నెహ్రూ ఉపన్యాసం వినుటకు వీలుగా ప్రత్యేకంగా సమావేశపరుచుచున్నది. అంతేగాక ఆయన వేడుకనే నెహ్రూ ఇవ్వనున్న ప్రసంగ దర్శనకోసం విదేశాల ప్రతినిధులు ఆతురతగా ఎదురు చూచుచున్నారు.

కంటో నెహ్రూ గారు ఐక్యరాజ్యసమితి భారతీయప్రతినిధివర్గంతో సమావేశమైన స్వదేశంలో అంతరంగిక స్థితిగతులు ఎలా వున్నదీ వారికి వివరించెనని తెలియుచున్న. నెహ్రూ భారతీయ ప్రతినిధివర్గముతు మళ్లీ ఇవాళకూడా కలుసుకొనెను.

ఫ్రెంచి నాయకులతోనూ, ప్రపంచ రాజకీయవేత్తలతోనూ, ప్రధానమంత్రి హోదాలో నెహ్రూ పరిచయంచేసుకొనుట బహు ప్రధానం. ఇంతవరకు కలుసుకొని రాజకీయవేత్తలనందరినీ నెహ్రూ తన సోదరి విజయలక్ష్మీ జాగ్రత్తగా టలులో ఇవాళ ఇవ్వనున్న విందులో కలుసుకుంటాడు

అయుధ తగ్గింపు సూచన విమర్శ

(1-వ పేజీ తరువాయి)

పూర్వం ప్రతిపాదించను. ఇప్పటికి మాలక్ష్యం అదే. సైన్యమును రష్యా ప్రతిపాదించినట్లుగా నూటికి 33 పాళ్ళు గాక నూటికి 80 పాళ్లు తగ్గించి వేయవలెనని మేము ఇప్పటికీ కోరుతున్నాము. కమ్యూనిస్టులతో పోరాటం పూర్తి కాగానే, ఈ ప్రతిపాదనను ఆచరణలో పెట్టుటకు మేము సంకల్పించియున్నాము."

ఫ్రెంచి ప్రతినిధికూడా రష్యా ప్రతిపాదనను తిరస్కరించుచు ఇట్లు చెప్పెను:

"ఈ ప్రతిపాదన సమగ్రమైన సిద్ధాంతంలాగా ఉన్నది; దానిని ఆచరణలో పెట్టే విధానమేదో రష్యా సూచించలేదు. ఈ సారి జనరల్ అసెంబ్లీ మళ్లీ సమావేశమయేలోగా అస్త్రనిషేధనకు అనుసరించవలసినమార్గం ఏమిటో సభికులు తుణ్ణంగా పరిశీలించి భద్రతామండలికి ఒక నివేదికను సమర్పించవలెనని నేను సూచించ గోరుతున్నాను."

బెల్జియమ్, ఫ్రెంచి ప్రతినిధి సూచనను బలపర్చెను. తనకు ఫ్రెంచి ప్రతినిధి ప్రతిపాదన ఒక్కటే ఆచరణ సాధ్యమైనదిగా కన్పించుచున్నదనీ, ప్రస్తుత పరిస్థితిలో అస్త్ర విసర్జన ప్రసంగ శాంతి భద్రతలకు దోహదం చేయుటకు బదులు విఘాతం కల్పించగలదనీ, బెల్జియమ్ ప్రతినిధి హెన్రీ రోలిన్ అనెను. హాలెండు ప్రతినిధి జూలియస్ కాట్జ్ సూషీ ఉపన్యసించుచూ, అన్ని ప్రతిపాదనలలోకి రష్యా ప్రతిపాదన ఒక్కటే నిర్మాణాత్మకమైనదనీ, ఆయుధ నిర్మాణంలో పోటాపోటీలు మాని ప్రపంచ ప్రజలు విసుగెత్తి పోయినారనీ అన్నారు. ఏ రాజ్యములు హృదయ పూర్వకంగా అస్త్ర విసర్జనను వాంఛించుచున్నదీ, ఎవరు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నదీ ప్రజల అంతరాత్మకు తెలుసుననీ, ప్రజల ముందు అసలు సంగతి దాచడం ఎవరికీ సాధ్యం కాదనీ నొక్కి చెప్పెను."

రాజకీయ ఉపసంఘం మళ్లీ బహుశా సోమవారం నాడు సమావేశమగును. భద్రతామండలిగాని ఇతర సంఘములుగాని సమావేశం కానివేళ ఈ ఉపసంఘ సమావేశం ఏర్పాటు చేయబడును. ఉపసంఘం ఎప్పుడు సమావేశం కావలసిందీ నిర్ణయించే బాధ్యత అధ్యక్షునికి వదిలివేయ బడినది.

పోలెండ్ ప్రతినిధి ఆరోపణ

ఆయా దేశముల ఆయుధ పరిమాణమును తగ్గించుట సాధ్యమా కాదా అన్న సమస్యను పరిశీలించుటకై ఐక్యరాజ్యసమితి నియోగించిన ఉపసంఘములో పోలండు ప్రతినిధి జూలియస్ కట్జుసుస్కీ మాట్లాడుచూ, ట్రూమన్ అధ్యక్షుడు ఒక మురా చేతుల్లో బందీగా ఉన్నాడని, మార్షల్ స్టాలిన్ శాంతిమాతను పంపుటకై ట్రూమన్ చేసిన ప్రయత్నమునకు అడ్డు లేగిలినదీ మురాయేనని, ఆరోపించెను. ఈ సందర్భంలో అసలు విషయాన్ని పరిశీలించి, అమెరికన్ ఆంతరంగిక విషయము జోలికి పోతున్నానని అధ్యక్షుడు పోలండు ప్రతినిధిని వారించగా, అమెరికా అంతరంగిక విషయములను చర్చించే ఉద్దేశ్యం తనకు లేదని, ఒక మురాచేరుల్లో ట్రూమన్ బందీగా ఉన్నాడన్న యథార్థమునుగూర్చి చర్చించకూడదని పోలిష్ ప్రతినిధి అనెను

అమెరికా రక్షణకు 1440 కోట్ల డాలర్లు

వాషింగ్టన్, అక్టోబరు 16 అమెరికా రక్షణకుగాను వచ్చే సంవత్సరంలో 1440 కోట్ల డాలర్లను ఖర్చుపెట్టవలెనని అధ్యక్షుడు ట్రూమన్ నేడు కాంగ్రెస్ రక్షణబడ్జెట్‌ను ప్రకటించు ప్రసంగపత్రికలు కొంత సడలబడుచున్నవని, రష్యనైనా ఇతరులకూడా ఇదివరకంత తీవ్రంగాలేదనీ, ప్రపంచ శాంతిపై తన ఆశలు మరింత గాఢమైనవనీ కూడా ట్రూమన్ నేడు పత్రికా సమావేశములో మాట్లాడుచు పంచ్చుకూ ప్రకటించెను.

రక్షణశాఖ అధికారులు 2,300 కోట్ల డాలర్ల బడ్జెట్‌ను కోరినారట కాని ట్రూమన్ దానిని 1440 కోట్లకు తగ్గించివేసెను. ప్రస్తుత సంవత్సరపు రక్షణబడ్జెట్ 1220 కోట్ల డాలర్లట ప్రపంచ శాంతికి స్థిరమైన పునాదులేర్పడుటకు ఆయుధ రక్షణ బడ్జెట్ 500, లేక 700 కోట్ల డాలర్లకు తగ్గించబడునని కూడా ట్రూమన్ ప్రకటించెను.

పట్టాభిగారి విజయావకాశాలు

అత్యధిక మెజారిటీతో ఎన్నిక కాగలరని ఢిల్లీపత్రిక సూచన

చెన్నపట్నం, అక్టోబరు 17: డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న సాయంత్రం విమానంలో ఢిల్లీనుండి వచ్చిరి. పట్టాభిగారు ఈ లోగా ఢిల్లీనుండి వర్తమానం వస్తే తప్ప, 24 వ తేదీ వరకూ ఇక్కడే ఉంటారని తెలుస్తున్నది కాంగ్రెసు అధ్యక్షుడుగా జరుగు పోటీలో పట్టాభిగారు గెలిచే అవకాశం అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. పోటీ నివారించేందుకు రాజేంద్రప్రసాద్‌గారు తీవ్రంగా పని చేశారని, మిగతా ముగ్గురు అభ్యర్థులు రాజెన్‌బాబు అడిగడమే తరువాయిగా తమ అభ్యర్థిత్వములు నుపసంహరించుకొనినని పట్టాభిగారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో ప్రసంగ సందర్భమున తెలిపిరి. "మిమ్ములను ఉపసంహరించుకొనమని కోరలేదా?" అన్నప్రశ్నకు ఇంతవరకూ ఎవ్వరూ కోరలేదని పట్టాభిగారు సమాధానంచెప్పారు. "టాండన్ గారిని కోరినప్పటికీ వారు ఉపసంహరించు కోలేదన్నమాట"అని సూచింపగా ఖచ్చితంగా ఏమీ సమాధానం చెప్పక "నేమ్యంబుల ఊహ్యంబులు" అని తప్పుకున్నారు

పట్టాభిగారి అభ్యర్థిత్వానికి పటేల్, నెహ్రూలు ప్రభృతులు అనుకూలంగాఉన్నట్లు వారివిజయానికి తోడ్పడగలరని నమ్మకంగా తెలుస్తున్నది. ఢిల్లీ "హిందుస్తాన్ టైమ్స్" పత్రిక పట్టాభిగారికి నూటికి 70 వోట్లురాగలవని ప్రకటించింది.

పట్టాభిగార్నే ఎన్నుకోవాలను ప్రకాశంగారి ప్రకటన 8-వ పేజీలో ప్రకటింపబడినది.

మదరాసు అసెంబ్లీసభ

చెన్నపట్నం, అక్టోబరు 17: మదరాసు అసెంబ్లీసభ జమీందారీ రద్దుబిల్లు చర్చ సాగించుటకు రేపు 13 వ తేదీ సమావేశమై ఈనెల 22-వ తేదీలోగా రెండవరీడింగు పూర్తిచేసి సభ్యులు కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక వ్యవహారములలో పాల్గొనుటకే నిమిత్తం 22 వ తేదీ వాయిదాపడును. పైగా తిరిగి అక్టోబరు 26 వ తేదీ కూడునని తెలియుచున్నది.

సమితి ఆదేశమునకు యూదులతిరస్కారము

టెల్‌ఎవీవ్, అక్టోబరు 16: దక్షిణ పాలస్తీనాలోని నీగెవ్ ఎడారిప్రాంతములో యుద్ధమును విరమించవలసినదని ఐక్యరాజ్య సమితి చేసిన ఆదేశమును ఇజ్రాయిల్ ప్రభుత్వము తిరస్కరించినది. ఎడారి కవతలఉన్న తమ స్థావరములకో స్వేచ్ఛగా రాకపోకలు సాగించుటకు వీలులేకుండ ఈజిప్షియులు అడ్డుపడుతున్నందున రాకపోకలకు సాధించేనిమిత్తం తాము యుద్ధముచేసి తీరెదమని ఇజ్రాయిల్ ప్రకటించినది.

నీగెవ్‌లో జరిగే యుద్ధమును గూర్చిన వార్తలను యూదులు పొక్కనిచ్చుటలేదు. యెరూసలెమ్‌లో పరిస్థితి నానాటికి విషమించుచున్నదని, నేడు ఉదయం యూదు అరబ్ సైన్యములు మోర్టారులతో మరతుపాకులతో తిరిగి యుద్ధ మారంభించినారనీ ఐక్యరాజ్యసమితి ఉద్యోగి ఒకడు నేడు హైఫాలో ప్రకటించెను. జెరుసలెంలో నేడు ప్రేలుడుధ్వనులు ఉపరితంగా వినబడినవట.

మౌంటుజియోన్ పద్దనున్న యూదు సోదరులపై గతరాత్రి అరబ్‌లు భీకరముగా మట్టడిచేసినారనీ, కాని వారు తరిమివేయబడిరనీ యూదులు నేడు ప్రకటించిరి.

హార్నిమనుగారి అంత్యక్రియలు

బొంబాయి, అక్టోబరు 16: హార్నిమను గారి మృతళేవరమును నేటిసాయంకాలము బొంబాయిలో గొప్పగా ఊరేగించి నేత్రీ స్మశానభూమికి తీసికొనిపోయిరి. అచటి ఆర్థిడీకనుటే

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణము

కార్యక్రమ మార్పుకై ప్రయత్నములు

చెన్నపట్నం, అక్టోబరు 16: తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమములో మార్పులు జరగవచ్చునని నేడు శ్రీ భక్తవత్సలం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచూ తెల్పిరి. హైదరాబాదు పరిస్థితి మారుటచే, ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయు క్రొత్త విధానములు నవలంబించుట కవకాశమున్నది. కొద్ది దినముల క్రిందట హైదరాబాదు ప్రభుత్వము తరపున శ్రీ వేపా కృష్ణమూర్తి, చెన్నరాష్ట్ర ప్రభుత్వముతో సమావేశములు జరిపెను. త్వరలో కేంద్రమంత్రి శ్రీ గాడ్గిల్, శ్రీ భక్తవత్సలంతో సహా హైదరాబాదుకు వెళ్లి క్రొత్త కార్యక్రమ నిర్ణయమునకై, సంప్రదింపులు జరిపెదరని మంత్రిగారు చెప్పిరి.

నగరమున గృహనిర్మాణ స్కీము

చెన్నపట్టణం, అక్టోబరు 16: గృహనిర్మాణశాఖామంత్రి డా॥ సురుపాదంగారు సహకార సంఘముల రిజిస్ట్రారుతోను, శ్రీ కే. వెంకటస్వామినాయుడు గారితోను కలిసి యీ దినం అడయారు, మైలాపూరు ఐనాపురములందు గృహనిర్మాణమునకై ఉద్దేశింపబడిన స్థలములను తనిఖీచేసిరి. ఈప్రాంతాలలో ముఖ్యంగా బీదలయిండ్లు నిర్మించుట అవసరమని మంత్రిగారు అభిప్రాయం సూచించిరి.

ఓటరు దరఖాస్తు ఫారములు

ఓటరులుగా చేరవలసినవారు దరఖాస్తులు పెట్టుకొనేందుకు ఫారములు తెలుగులో అచ్చయినవి 19, అచ్చప్పనాయకు వీధిలో డా॥ కె. వి. స్వామిగారిదగ్గర లభించును. తీరికగల విద్యార్థులు, తదితరులు వాటిని గైకొని, నగరంలో తెలుగువారందరికి అందజేసి, ఓటరులుగా 23 తేదీలోగా చేర్పించమని డా॥ స్వామిగారు కోరుచున్నారు.

క్లబ్బులలో డబ్బుపెట్టి పేకాట నిషేధం

క్లబ్బులలో డబ్బుపెట్టి పేక, ఆడటమును గూర్చి నిషేధించు బిల్లు 16 వ తేదీ మంత్రుల సమావేశములో చర్చింపబడెనని తెలియుచున్నది.

హోమోగార్డులు

మదరాసు నగరానికి మొత్తం 829 మంది హోమోగార్డులు యింతవరకు చేర్చుకొనబడిరి. 15 తేదీన 111 మంది చేర్చుకొనబడిరి. తిరిగి 29 తేదీ మరికొందరు చేర్చుకొనబడుదురు.

మద్రాసు ప్రధాని పర్యటన

మద్రాసు ప్రధాని ఓమందూరు రామస్వామిరెడ్డియారుగారు 22 వ తేదీన కోయంబత్తూరుకు ప్రాతిపదిక విద్యాకేంద్రమును ప్రారంభించుటకు వెళ్లెదరు.

తిండివనంలో రెడ్డియార్ పార్కు

తిండివనంలో 15 వ తేదీన స్థానికశాఖామాత్యులు కల్లూరి చంద్రమౌళిగారు ఓమందూరి రామస్వామిరెడ్డియారుపార్కును తెరచిరి. రామస్వామిరెడ్డిగారు స్వార్థరహితుడనియు, అయితే కొన్ని విచిత్ర లక్షణములు, మొండిపట్టుదలగలవాడనియు, వారిని దురర్థముచేసుకొనరాదనియు చెప్పిరి. స్థానిక పంచాయితీబోర్డువారు మంత్రిగారికి సన్మానపత్రము సమర్పించిరి. పంచాయితీబిల్లు, గ్రామాభివృద్ధినిగూర్చి మంత్రిగారు వివరించిరి.

పరిశ్రమల మంత్రికి చేనేత కాంగ్రెసు విజ్ఞప్తి

నేడు పరిశ్రమల మంత్రి శ్రీ సీతారామరెడ్డిని, చేనేత కాంగ్రెసు తరపున శ్రీయుతులు దామెర్ల రమాకాంతరావు, ప్రముఖ కోటయ్య, ఇనుమర్తి వీరభద్రరావుగారలు కలసికొని, నూలు పంపక కార్యక్రమమనంతయు చేనేత సహకార సంఘముల ద్వారానే జరిపింప వలెనని విన్నవించిరి. వీరు మంత్రిగారితో సంభాషించుచున్నప్పుడు కో అపరేటివ్ రిజిస్ట్రారు, జాయింటు రిజిస్ట్రారు, అభివృద్ధి శాఖా కార్యదర్శి సత్యనాథన్‌గారలుకూడా ఉండిరి.

ఈ మధ్య, నూలు పంపకము, సహకార సంఘములకు ఏబది వంతులు, తదితర ఏజెన్సీలకు ఏబది వంతులుగా పంచుటచే, చేనేత వారులకు నష్టము కలుగుచున్నదని, మంత్రిగారికి విన్నవించిరి. చెన్నరాష్ట్రములో దాదాపు 6 లక్షల మగ్గములుండుటచే నూలు కోటాను 25 వేల బేళ్లకు పెంచుటకై ప్రభుత్వము పూనుకొనవలసినని, నూలు పంపకములో చేనేతవారు తప్ప తదితరులకు స్థానముండరాదని, నూలు రవాణాను త్వరగా చేసి సకాలములో పంపకము చేయు ఏర్పాటులను చేయవలెనని, నూలు సలహా సంఘమును పునరుద్ధరింపవలెనని కూడా పై మగ్గరు చేసిన కాంగ్రెసు ప్రతినిధులు మంత్రిగారికి విన్నవించుకొనిరి.

కాంగ్రెస్ అధ్యక్షత

పట్టాభిగారిని బలపర్చాలని ప్రకాశంగారి విజ్ఞప్తి

చెన్నపట్నం, అక్టోబరు 16: రాష్ట్రపతి ఎన్నికలలో డా॥ పట్టాభి సీతారామయ్యగారిని బలపర్చవలెనని సర్వ రాష్ట్రములకూ విజ్ఞప్తిచేయుచూ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేడొక పత్రికా ప్రకటన చేసిరి. డా॥ పట్టాభిగారు చిరకాలం కాంగ్రెస్ కార్యవర్గంలో సభ్యులుగా ఉన్నారని జ్ఞప్తికి తెచ్చుచూ, రాష్ట్రాది భేదముల నెన్నడూ గమనించక సర్వరాష్ట్రములకూ, సంస్థానముల కూ వారు సేవచేసినవారని ప్రకాశంగారు ప్రకటనలో చెప్పిరి.

రాష్ట్ర, పక్ష విభేదములను విస్మరించి డా॥ పట్టాభిగారిని బలపర్చుట అందరి విధియై యున్నదనిరి. ప్రస్తుత క్లిష్ట సమయములో జాతీయ, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించి దేశమును సక్రమ పథమున అనుగమించుటకుగాను నాయకత్వం వహించుటకు వారి అపార అనుభవం, విజ్ఞాన వికాసములతో డా॥ పట్టాభిగారొకరే ఇప్పుడు సమర్థులని ప్రకాశంగారు చెప్పిరి.

శ్రీ వావిళ్ల వారి విజ్ఞప్తి

చెన్నపురి ఆంధ్రప్రజా సంఘ అధ్యక్షులు శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు డా॥ పట్టాభిగారిని రాష్ట్రపతిగా ఎన్నుకొనుటకు తోడ్పడ వలెనని ఆంధ్ర కాంగ్రెస్ వారులకు విజ్ఞప్తి చేయుచూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులకు తంతిని పంపిరి.

సర్దార్ పటేల్‌తో ప్రకాశంగారి సంభాషణ

న్యూఢిల్లీ, అక్టోబరు 15: హైదరాబాదునుండి బుధవారం ఇక్కడకు వచ్చిన మాజీ ఘద్రాసుప్రధాని, శ్రీ టంగుటూరి ప్రకాశంగారు నిన్నటిరోజున సర్దార్ పటేల్‌ను కలిశారు. వీరు సర్దార్ పటేల్‌తో హైదరాబాదులోని కమ్యూనిస్టుల చర్యలగురించి చర్చించారని తెలుస్తున్నది.

గ్లోబ్.

విద్యుచ్ఛక్తిని పూర్తిగా వశపర్చుకోడానికి నిర్ణయం

చెన్నపట్నం, అక్టోబరు17: విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరాలను అవసరమని తోచినప్పుడు స్వాధీన పర్చుకోడానికి కావలసిన అధికారాలను గ్రహించుటకు మద్రాసు మంత్రి వర్గం నిన్న సాయంకాలం నిర్ణయించింది. కంపెనీల నుండి ఉత్పత్తి సరఫరాలను ఆధీనం చేసుకొను అధికారమును ప్రభుత్వమున కిచ్చు ఒక శాసనమును మంత్రి వర్గం ఆమోదించింది. ఈ శాసనమును ప్రతిపాదించుటకు భారత ప్రభుత్వ ఆమోదం పొందవలసి యున్నది.

ఆహార సలహా సంఘం

మదరాసురాష్ట్రీయ ఆహారసలహాసంఘ సభ యీ నెల 27 తేదీన మదరాసు కోటలో జరగును. మంత్రి రాజాజీగారు ఆహార పరిస్థితిని గూర్చి ఎలుకపరుతురు. ప్రధాన మంత్రి సభకు హాజరగుదురు. 19వ తేదీ ఉదయం డా॥ రాజనుగారు పత్రికా ప్రతినిధుల సభ జరిపెదరు.

రాష్ట్రములో రజాకార్ డైరీలు

చెన్నపట్నం, అక్టోబరు 16: ప్రస్తుతము బళ్లారి, వేలూరు, కడలూరు, చెన్నపట్నం జిల్లాలలో దాదాపు నాలుగువేల మంది రజాకార్లు కలరు. ఇందులో ముఖ్య నాయకులను మాత్రమే యిచట ఉంచి, మిగిలినవారిని హైదరాబాదుకు పంపివేయు ప్రభుత్వము ఆలోచించుచున్నది. అనేకులు రజాకార్లు తాము నిర్దోషులమని చెప్పుకొనుచున్నప్పటికి, అరెస్టు చేయనప్పుడు మాత్రము వారిద్దరికష్టము బంగారము, నోట్లు కనపడినవి. ఏమైనను వీరి విషయమును హైదరాబాదులోనే విచారించుటకు, పంపివేయుగురు.

వ్యవసాయ కూలీలకై బ్యూరోమోదన చట్టము

చెన్నపట్నం, అక్టోబరు 16: ప్రభుత్వమువారు త్వరలో భూములేని వ్యవసాయకులకొరకై ఒక బ్యూరోమోదన చట్టమును ప్రవేశపెట్టనున్నారని తెలియుచున్నది.

చెన్నపురి బస్సుకార్మికుల సమ్మెనోటీసు, ఉపసంహరణ

చెన్నపట్నం, అక్టోబరు 17: అక్టోబరు 24 వ తేదీనుండి సమ్మెచేయుగలరని చెన్నపురి బస్సుకార్మికుల సంఘం ఇచ్చిన నోటీసును వారుపసంహరించుకొనిరి.

శ్రీ శాంతి రామమూర్తిగారు

చెన్నపట్నం, అక్టోబరు 17: శ్రీ శాంతి రామమూర్తిగారు నిన్న సాయంకాలం పబ్లిక్‌వర్కు శాఖామంత్రి భక్తవత్సలంగారిని దర్శించిరి.

పశువుల మేత

చెన్నపట్నం, అక్టోబరు 17: పశువుల క్షేమ నిమిత్తం మొక్కలు పెంచుటకుగాను పన్నెండు వందల నవసరం లేని మాగాణులపై తీరంధ్రంలో సంతర్పణములకు ప్రభుత్వం పోరంబోకు భూములను కోరిన వారికి ఇచ్చుటకు నిశ్చయించినది.

హైదరాబాద్‌లో ఏర్పడిననూతన పరిస్థితి

తదనుగుణంగా ముస్లింల కార్యక్రమ నిర్ణయం

సంస్థానంలోని ముస్లిం ప్రముఖుల సమాలోచనలు

హైదరాబాద్, అక్టోబరు 16: హైదరాబాద్‌లోని అభ్యుదయ కాముక ముస్లిం ప్రముఖులు, ప్రస్తుత మారిపోయిన పరిస్థితుల దృష్ట్యా సంస్థాన ముస్లింలకు మార్గదర్శకంగా నుండునట్లు ఒక కార్యక్రమమును నిర్ణయించుటను గురించి చర్చలు జరుపుచున్నారు. అలీఖాన్ క్లబ్ సమావేశంలో, సంస్థానంలోని అభ్యుదయ రాజకీయ పక్షనాయకులతో సంప్రదించిన పిమ్మట ముస్లింల కొరకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమమును తయారుచేయుటకు ఒక బోర్డును ఏర్పాటు చేయవలెనని నిర్ణయించిరి. డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ యీ బోర్డుకు సమావేశ కర్తగాను, నవాబ్ అక్బార్ యార్ జంగ్, నవాబ్ నజీర్ యార్ జంగ్, మీర్జా మహమ్మద్ నేగ్, మౌలానా రజీద్ తురబీ, మౌల్వీ నూరుల్లా హసానీ సభ్యులుగాను ఎన్నుకొనబడిరి. సంస్థానంలో శాంతిభద్రతల పునరుద్ధరణ విషయంలో మిలిటరీ సివిల్ అధికారులకు సహాయం చేయుటకును, కాందిశీకులకు పునరావాస సౌకర్యములు కలిగించుటలో సహాయం చేయుటకును నవాబ్ మీర్జా యార్ జంగ్ సమావేశ కర్తగా ఒక సంఘమును ఏర్పాటు చేయుటకు నిర్ణయించిరి.

బ్రిగేడియర్ వర్మకు సన్మానం

హైదరాబాద్‌లోని మత నాయకుల సంఘంవారు మొదటి సాయుధదళ బ్రిగేడియర్ వర్మగారికి నిన్న సన్మానం చేసిరి. ఆ సందర్భంలో వర్మగారిట్లు ప్రసంగించిరి. "సైనికులకు మతంలేదు. శాంతిభద్రతలను నెలకొల్పుటలో పౌరులకు సహాయం చేయుటయే వారిపని. అదే విధంగా హైదరాబాద్ సంస్థానంలో అత్యాచారములను నిర్మూలించి శాంతి భద్రతలు కాపాడుటకే భారత సైన్యములు పని చేయుచున్నవి." సంస్థానంలో శాంతి భద్రతలను కాపాడుటలో అధికార్లతో సహకరించ వలసిందని వర్మగారు మత నాయకులకు విజ్ఞప్తి చేసిరి.

మేజర్ జనరల్ చౌధరి

హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరీ వరంగల్, నల్లగొండజిల్లాలలో మూడు రోజులపాటు పర్యటించి శనివారం సాయంకాలం సికందరాబాద్ తిరిగివచ్చెను. ఆయన యీ జిల్లాలలో దాదాపు 500 మైళ్ల పర్యటించెను. జనరల్ చౌధరీ సోమవారంనాడు నాగపూర్ వెళ్లునని తెలియుచున్నది. ఆయన రాష్ట్ర ప్రభుత్వముతో పరిపాలనా విషయములను గురించి సంప్రదించునని తెలియుచున్నది.

హైదరాబాద్ నూతన ప్రధాన కార్యదర్శి

ఉదయపూర్, అక్టోబరు 6: హైదరాబాద్ సంస్థాన ప్రధాన కార్యదర్శిగా ఐ. సి. జైన్ నియమించబడెనని యూఫీ తెలియుచున్నది. రాజస్థాన్ యూనియన్‌కు కార్యదర్శిగా యిక్కడకు వచ్చిన జైను యీ నూతన పదవిని స్వీకరించుటకుగాను నిన్న ఢిల్లీ వెళ్లెను.

రజాకార్ నాయకుని అరెస్టు

బుధవారం అనే పేరుతో వ్యవహరించుచున్న బాబూఖాన్ అను సికందరాబాద్ రజాకార్ నాయకుడు నేడు సికందరాబాద్ పోలీసులచే అరెస్టు చేయబడెను. సికందరాబాద్‌లో యింకను తప్పించుకొని తిరుగుచున్న రజాకార్ నాయకుల సంఖ్య 30 అని తెలియుచున్నది.

ఈ నగరమునకు దగ్గరనున్న గోరీలనుండి పోలీసులు 4 యీటెలను, ఒక చిన్నకత్తి, రెండు పెద్దకత్తులను పట్టుకొనిరి.

హైదరాబాద్ సమాచార శాఖ డైరక్టరు

భారత ప్రభుత్వ సమాచారశాఖ ఉపకార్యదర్శి పినోత్ యిరు. రావుగారు హైదరాబాద్ సమాచార శాఖాధిపతుగా నియమించబడినారని తెలియుచున్నది. సంస్థాన సమాచారశాఖ పునర్నిర్మాణ విషయంలో హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలనాధికారికి, భారత ప్రభుత్వమునకు ఒక నివేదిక అందచేయుటకుగాను పినోత్ రావుగారు గత వారం రోజులనుండి హైదరాబాద్ లో ఉంటున్నారు.

సంస్థాన కాంగ్రెస్ నాయకుల పర్యటన

సంస్థానకాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు దీపక్, ఉస్మానాబాద్ జిల్లాలలో 6 రోజులు పర్యటించుటకుగాను నేడు బయలుదేరి వెళ్లిరి. సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గసభ్యులుకూడ లేదు జిల్లాలలో పర్యటించుటకు వెళ్లిరి. నుల్బర్గా, రాయచూరు జిల్లాలలో పర్యటించుటకు ప్రధానకార్యదర్శి నాందేడునకు డి. జి. రింగు, ఔరంగాబాద్‌కు జి. డి. ప్రధాన్, కరీంనగర్‌కు నాడపాటి రామచంద్రరావు, జహీరాబాద్‌కు కేశవరావుగార్లు వెళ్లిరి. వారు అక్టోబరు 22 తేదీకి హైదరాబాద్ చేరగలరని తెలియుచున్నది.

ప్రముఖ రజాకార్ అరెస్టు

సికందరాబాద్‌లో జరిగిన అత్యాచారములకు కారణభూతుడని చెప్పబడుచున్న యూసూఫ్ అను ప్రముఖ రజాకార్ అరెస్టుచేయబడెను.

నిజాం సంస్థాన రైల్వేబోర్డు రద్దు

హైదరాబాద్, అక్టోబరు 15: నిజాం సంస్థాన రైల్వేబోర్డు రద్దుచేయబడినదని తెలియుచున్నది.

బొంబాయి ఆది ఆంధ్ర సేవా సంఘం

బొంబాయి, అక్టోబరు 14: హైదరాబాద్ సంస్థానంనుండి కల్లోల సమయంలో యూనియన్ ప్రాంతాలకు వెళ్లిన కాందిశీకులందరు స్వస్థానములకు వచ్చువరకు సంస్థానంలో ఓటర్ల జాబితాలను తయారు చేయించవద్దని హైదరాబాద్ మిలిటరీ గవర్నరును, భారత ప్రభుత్వ సంస్థాన శాఖను కోరుచు గత వారంలో జరిగిన బొంబాయి ఆది ఆంధ్ర సేవాసంఘం సమావేశంలో తీర్మానించి బడెను. సంస్థానంలో శాంతి భద్రతలు పూర్తిగా జనుల వరకు సంస్థానంలో ప్రస్తుతమున్న పరిపాలనే కొనసాగించవలెను. స్వస్థానములకు వచ్చుటకుగాను ప్రస్తుతంయూనియన్ ప్రాంతాలలోనున్న నిజాం కాందిశీకులకు సౌకర్యములు కలుగజేయవలెను. సంస్థానంలో గతసంవత్సరం ముస్లిం మతంలోకి మార్చబడిన వారందరిని ముఖ్యంగా హరిజనులను తిరిగి వారి మతంలోకి మార్చవలెను. అని తీర్మానములు చేయబడెను. బి. ఎస్. వెంకట్రావు, శ్యామ సుందర్ వంటి అనకాపావారు పై తీర్మాన కార్య తీసుకోవలసిందని మిలిటరీ గవర్నరును కోరిరి.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ తెలంగాణా శాఖ పునరుద్ధరణ

చెన్నపట్నం, అక్టోబరు 14: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ పాలకవర్గం 12-వ తేదీన నెల్లూరుజిల్లా యల్లయపాళెములో గోపరాజు రామచంద్రరావుగారి అధ్యక్షతన సమావేశమైనది.

ఆంధ్ర గ్రంథాలయోద్యమమునకు గాడిచర్ల హరి సర్వోత్తమరావుగారి అపారసేవకు చిహ్నంగా ఆంధ్రదేశ గ్రంథాలయభవనానికి 'సర్వోత్తమ భవనమ'ని నామకరణము చేయుట కంగీకరిస్తూనూ, యల్లయపాళెం వాస్తవ్యులు ఇసనాక చంద్రశేఖరరెడ్డిగారు కీర్తిశేషులైన తమ ధర్మపత్ని అన్నపూర్ణాదేవి జ్ఞాపకార్థముగ గ్రంథాలయమును నిర్మించినందుకు వారిని అభినందిస్తూనూ, భారత ప్రభుత్వమువారు హైదరాబాదులో తీసుకొన్న పోలీసుచర్యల అతి త్వరితవిజయము నియంత్రృత్వవిధాన జనప్రియతను సూచించు చున్నదనగా దీనికి ప్రత్యేక సంతోషమును వెలిబుచ్చుతూ, యీ సందర్భమున హైదరాబాదు రాజ్యంలోని పౌరులను, ఇందు ముఖ్యంగా తెలంగాణా ప్రజలను అభినందిస్తూనూ, సంఘముయొక్క తెలంగాణా శాఖా కార్యాలయమును త్వరలో పునరుద్ధరించుటకునూ తీర్మానములు చేయబడినవి.

తిరువాన్కూర్ మంత్రి వర్గం రాజీనామా

ట్రివేంద్రమ్, అక్టోబర్ 16: ప్రధాన మంత్రి, పట్టంతానుపిళ్ళగారు, తన మంత్రి వర్గముయొక్క రాజీనామాను నేడు మహారాజావారికి అందజేసిరి.

ఈ మంత్రివర్గము రాజీనామా నొసంగుటకు, కారకులైన స్టేట్ కాంగ్రెసువర్గములలో విచారింపగా క్రొత్తమంత్రివర్గమును నిర్మించు విషయమున ఇంకనూ ఎట్టి నిర్ణయములునూ జరుగలేదని తెలియుచున్నది. ఈ నెల 20 తేదీన జరుగనున్న పార్టీ సమావేశమునందునిర్ణయము జరుగునని తెలియుచున్నది. ఈలోగా, అర్థార్థముగా నిలచియున్న పనుల నన్నిటినీ త్వరగా ముగించివేయుటకు మంత్రివర్గము దినదినమూ సమావేశమగుచున్నది.

ఈరోజు ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయుల వేతనములు రు 15 నుండి రు 18 లకు పెంచబడినవి. కరువుభత్యముతో కలుపుకొని ఇప్పుడు రు 31-0-0 అగును.

మహారాజావారి జన్మదినోత్సవముల సందర్భమున సంస్థానమునందలి పేదలకు అన్నదానము చేయుటకు 40 వేల రూపాయలు మంజూరు చేయబడినది.

సోమవారంనాడు పనిలోచేరుటకు బొంబాయి రేవుకార్మికులనిర్ణయం

బొంబాయి, అక్టోబరు 16: అక్టోబరు 18 వ తేదీ సోమవారం ఉదయంనుండి పనిలోచేరుటకు బొంబాయి రేవుకార్మికులు నేడు స్వస్థ్య సమావేశంలో తీర్మానించుకొనిరి.

ఐక్య మహారాష్ట్ర నిర్మాణం

ఆర్. డి. దేశముఖ్ హెచ్చరిక

బొంబాయి, అక్టోబరు 16: ఏదో తలవని తలంపుగా గొప్ప అదృష్టమును చేపట్టుదమనే తలంపుతో మనం భాషాప్రయుక్త రాష్ట్రమును కోరుటలేదు. అతి శీఘ్రకాలములో, అత్యంత సౌష్టవమైన పంథాలో, క్రమ భారతజాతి, ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధికి, భాషాప్రయుక్తమైన రాష్ట్రము ఎక్కువగా చేయూత నివ్వగలదనే దృష్టి నిశ్చయం మనకు ఉండుటచేతనే, భాషాప్రయుక్త రాష్ట్రమును మనము కోరుచున్నాము." అని నేడిక్కడ జరిగిన ఐక్య మహారాష్ట్ర సమావేశములో ఆర్. డి. దేశముఖ్ ఉద్ఘాటించెను. దేశముఖ్ యిదివరలో దక్షిణాఫ్రికాలో భారత ప్రభుత్వ హైకమీషనర్‌గా పని చేసెను.

1921 లో కాంగ్రెస్ ఆమోదించిన భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సిద్ధాంతమును ప్రస్తుతికి తెచ్చి దేశముఖ్ ఇట్లనెను.

"ఈనాడు మనము స్వాతంత్ర్యము చేపట్టితిమి. సుమారు యిరువదియేండ్లుగా మన అందరికి ధృవతారగానున్న కాంగ్రెస్ యీ నాడు అధికారము చేపట్టినది. కాబట్టి లోగడ కాంగ్రెస్ చేసిన వాగ్దానము విప్పుడు చెల్లింపబడునని మనము ఆశించుట సహజము. ఇంటిపెత్తనం సంపాదించుకొన్న తరువాత, యింటికి యజమానిత్వము వహించిన, సమర్థుడైన నాయకుడు, యింటిని, స్పర్థలకు వీలులేకుండా వాసయోగ్యముగా చేయునని ప్రజలు ఆశించెదరు. అటులనే భిన్న భాషారాష్ట్రీయుల మధ్య అనివార్యమైన స్పర్థలు, పరస్పర ద్వేషములు, భాషారాష్ట్ర నిర్మాణము ద్వారా తొలగింపబడునని ఆశించుచున్నాము."

మహారాష్ట్ర సభ

బొంబాయి, అక్టోబరు 16: భాషాప్రయుక్తముగ ప్రత్యేక రాష్ట్రమును వాంఛించుటలో తమ ఐక్యతను ప్రదర్శించుటకై 25 వేల మంది మహారాష్ట్రులు ఈ సాయంత్రం శివాజీపార్క్ (దాదర్)లో బ్రహ్మాండమైన సభ జరిపిరి.

సమైక్య మహారాష్ట్ర సమావేశమను పేరిట జరిగిన యీ సభకు, పలు ప్రాంతములనుండి ప్రతినిధులు వచ్చిరి. సమావేశమునకు హాజరైనవారిలో 5 వేల మంది మహిళలుగూడా ఉండిరి.

సభా వేదికపైన, మహాత్మాగాంధి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, లోకమాన్య తిలక్, శివాజీ పటములు అలంకరింపబడెను.

సమావేశమునకు వచ్చినవారిలో డా॥ యం. ఆర్. జయకర్, సేనాపతి బాపట్, డా॥ గాడ్గిల్, యల్. బి. భోపాట్కర్, నాసూదేవరావు కాళేగారలు ఉన్నారు. సమావేశము జయప్రదము కావలెనని ఆకాంక్షించుచూ షుమారు వంద సందేశములు వచ్చినవి.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు డి. వి. దేశముఖ్ మాట్లాడుచూ, భాషారాష్ట్ర విచారణ సంఘ ప్రశ్నావళి చాలా ఆశ్చర్యకరముగా నున్నదని, భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణావకాశమును గురించి మాత్రమే యీ సంఘము పరిశీలించవలెనుగాని ముఖ్యనగరములను ప్రత్యేకరాష్ట్రములుగా నిర్మించుట గురించి యోచించరాదని అనెను. నగరములను ప్రత్యేక రాష్ట్రములుగా నిర్మించుటవల్ల ప్రమాదమున్నదని దేశముఖ్ హెచ్చరించెను.

బొంబాయినగరమును మహారాష్ట్రులు కోల్పోవజాలరని, బొంబాయి మహారాష్ట్రములో భాగమని స్పష్టీకరించెను.

మహాత్మాగాంధీ, కేల్కార్, ఖాదీ కార్కార్ బి. యస్. మూంజీ, నారిమన్ నింబ్కార్ గారల మృతికి సంతాపము వెలిబుచ్చుచూ మహాసభలో తీర్మానములు చేయబడెను. రేపు సాయంత్రం 5 గంటల వరకు సభ వాయిదా పడెను.

కర్నూలులో బియ్యం కొరత

కర్నూలు, అక్టో 16: నేటినుండి ఇప్పట 8 ఔన్సుల చేమను ఇవ్వవలసియున్నది. ఉన్న రిలీఫు షాపులు చాలా భాగం, బియ్యంలేక మూసివేసిరి. తెలిచివున్న కొద్ది షాపులవద్ద ప్రజలు గుంపులు గుంపులుగ గూడిరి. కాని వాటిలో ఉన్న సరుకు చాలా కొద్ది అగుటచే చాలా మంది ఆశాభంగముపొందిరి. హోల్‌సేల్ కోటా ఆపరేటివ్ స్టోర్సులో బియ్యము, జొన్నలు కూడ లేవు. రాష్ట్ర విభజనకంచ నిల్వ చేసిన 3 వేల టన్నుల బియ్యం, 1200 బస్తాల నూకలు మాత్రం ఉన్నవి. ప్రజలు ఇతర త్రా సేరు రూపాయి చొప్పున కొనుక్కోవలసి వచ్చుచున్నది.

భూమిని జాతీయం చేయుటకు బిల్లు

భారత భూస్వాములకు పరిహారం

ఇండియా బర్మాప్రభుత్వాలచర్చలు

న్యూఢిల్లీ, అక్టో 16: బర్మాశాసనసభలో ప్రభుత్వంచే ప్రతిపాదించబడిన భూమి జాతీయకరణపు బిల్లు ఆమోదించుటవలన, బర్మాలో భూములు కలిగిన్న భారతీయులకు తగిన పరిహారం వచ్చేట్లు చూడవలసిన అవసరం భారతప్రభుత్వానికి కలిగి బర్మాప్రభుత్వంతో సంప్రదింపులు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. భారతప్రభుత్వం తన రంగూన్ రాయబారికి బర్మా ప్రభుత్వంతో ఈ విషయం కదిలించమని ఉత్తరువు చేసినది. బర్మాలోని 120 లక్షల ఎకరాల వరిసాగుబడి భూమిలోనూ 25 లక్షల ఎకరాలకు దక్షిణదేశంలోని చెట్టియారులే యజమానులు.

తన దేశంలో భూమి సంస్కరణలు, జాతీయకరణాలను బర్మాప్రభుత్వం చేస్తుంటే భారత ప్రభుత్వం కాదనదు కాని, అక్కడ భూములు గల భారతీయులకు తగిన పరిహారం రాబోతనని మాత్రం భారత ప్రభుత్వం కోరగలదని తెలుస్తున్నది. ప్రస్తుతం ఇవ్వ నిర్ణయించబడిన పరిహారం ఒక ఏటికాలు మొత్తంలో సగం మాత్రమేనని, ఇది ఇవ్వటమంటే దాదాపు యజమానులకు ఏమీ ఇవ్వకుండా వెళ్లగొట్టటమె ననీ తెలుస్తున్నది. భారతీయులు భూములు కలవారిలో అధిక సంఖ్యాకులు దక్షిణ దేశపు చెట్టియార్లు. బర్మా మొత్తంలో వరి సాగుబడి అయే 120 లక్షల ఎకరాలలోనూ 25 లక్షల ఎకరాలు చెట్టియార్లవే.

యజమానులకు పరిహారాలు ఏ విధంగా ఇవ్వవలసినదో నిర్ణయించుటకు బర్మా ప్రభుత్వం తమ ప్లానింగు సలహాదారు జె. ఎన్. ఖర్నివాల్ అధ్యక్షతన ఒక పరిశీలక సంఘాన్ని నియమించినది. కాని దాని నివేదిక వచ్చేవరకూ ఆగకుండా ఒక్క రోజులో హడావుడిగా శాసనసభలో బిల్లును పాసు చేసినది. ఈ పరిశీలన సంఘం తారతమ్యాలు లేకుండా అందరికీ ప్రస్తుతధరను పట్టి పరిహారం ఇవ్వవలెననీ, ధరలు తెలియని సందర్భాల్లో సం॥ కాలు మొత్తమునకు 10 రెట్లు కాని, సం॥ శిస్తుకు 20 రెట్లు కానీ, పరిహారం ఇవ్వవలెనని ప్రతిపాదించినది.

బర్మా శాసనసభ ఆమోదించినబిల్లు ప్రకారం పరిహారం ఇప్పుడు ఇవ్వరని తెలుస్తున్నది. ధనమును వెంటనే ఇచ్చి బయటకు తీసుకొనివెళ్లే అనుమతి నివ్వరాలేనని చెట్టియార్లు కోరుతున్నారు. ఇంత పెద్దమొత్తం దేశంలోనుండి బయటికి వెళ్లటం ప్రస్తుత పరిస్థితుల్లో క్షేమకరం కాదని బర్మీయులు అభిప్రాయ పడుతున్నారు.

భారత వాణిజ్య, పారిశ్రామికమండలి, బర్మాలో ఆస్తిపాస్తులు, వ్యాపారం భారీ ఎస్టేట్‌లగల పెద్ద వర్తకులతో త్వరలోనే ఒక సమావేశం జరపబోతున్నది.

చైనాలో కాగితం కరవు

షాంగై, అక్టోబరు16: చైనాలోని షాంగై నగరమందున్న కాగితాల ఫ్యాక్టరీలో కాగితాలు ఉత్పత్తి క్షీణించినది. కాగితాలు తయారుచేయుటకు కావలసిన నెదురుగుజ్జు సమృద్ధిగా సప్లయి అగుటలేదు. అందువల్ల చైనాప్రభుత్వము ఇటీవల చలామణీలోనుండి రద్దుచేసిన పాతకరెన్సీ నోట్లను యీకాగితాల ఫ్యాక్టరీకి అమ్మవలసినదని కాగితాల ఫ్యాక్టరీ యజమానులు కోరిరి. ఆ కరెన్సీనోట్లు కాగితాలను నానబెట్టి కాగితంగుజ్జు తయారు చేసి దానితో క్రొత్త తాజా కాగితములను తయారు చేయుదలంచిరి. రద్దయిన ప్రభుత్వపుపాతకరెన్సీ నోట్లకట్టల తూకము 50 వేల టన్నుల వరకుకలదు. అందులో 30 వేల టన్నుల పాతనోట్లు షాంగై నగరములోనే లభించగలదు. ఈకాగితాల ఫ్యాక్టరీలో నెల 1 కి 4 వేల టన్నుల కాగితం మాత్రమే ఉత్పత్తి కాగలదు.

ప్రకటన

దేశోద్ధరణయనుచు సంఘాలో నడవుచున్న ఎడ కమ్యూనిస్టు పార్టీకుండి నా సర్వస్వత్వమునకు రాజీనామా ఇచ్చియున్నాను. నెహ్రూ ప్రభుత్వమును బలపర్చుచు కాంగ్రెస్‌లో చేరుచున్నాను.
8-10-48 దోరపిల్లి తంబయ్య వ్రాలు.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్
ఓ. పి. నెం 333 ఆఫ్ 1948.
1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయములోను ఈస్టు ఇండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ లోను

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ వారిచే పైకంపెనీ వైండింగ్ అప్ చేయబడుటకు సదరు కంపెనీ కంట్రిబ్యూటరీ అయిన శ్రీ ఎం. ఎస్. ఆర్. డి'క్రజ్ 7-10-48 తేదీ మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరులో పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషను 1-11-1948 తేదిన విచారింపబడుటకు డైరెక్టు గాబడియున్నది. పై ఆక్టు క్రింద సదరు కంపెనీ వైండింగ్ అప్ చేయుబడు ఆర్డరు నిచ్చు విషయమై కంపెనీయే క్రెడిటరు గాని కంట్రిబ్యూటరీ

ప్రభుత్వ నిర్వహణలో "సవర్ణుల" ప్రాబల్యం

హరిజనులకు కార్మ్యయ్య గారి బోధ

ఏలూరు, అక్టోబరు 12: "ఈ కాంగ్రెసు ప్రభుత్వం హరిజనుల కేమీ చేయజాలదు. ఏమి చేయవలచినా, ప్రభుత్వం క్రింది ఉద్యోగుల అభిప్రాయం ప్రకారం నడవాలి. ఆ ఉద్యోగస్థులలో కరణం మొదలు పై ఉద్యోగస్థులందరకు అందునా "సవర్ణుల" అగ్రవర్ణాల వారి నివేదికలు హరిజనుల కొరకులకు అనుకూలముగ నుండవు. చివరకు మంత్రివర్గంలో కూడా నేను తప్ప మిగతా అందరూ సవర్ణులే కావడం వల్ల వారి ప్రాబల్యమే పనిచేస్తోంది. నే నేమీ చేయజాలకపోతున్నాను." అని హరిజనోద్ధరణమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు ఈ నెల 9 వ తేదీన నుండుగొలనులో ఉపన్యసించుచు నుడివిరి.

కూర్మయ్యగారు ఆరోజున మద్యనిషేధ ప్రచార పర్యటన సందర్భమున ఏలూరు తాలూకా పెదపాడు, వంగాయగూడెం, పిలాసపేట, దెందులూరు, గుండుగొలను గ్రామములకు వెళ్లి ఉపన్యాసము చేసిరి. పెదపాడులో వ్యవసాయకార్మికుల సభలో పాల్గొనిరి. హరిజనుల కష్టనిష్ఠురములు తెలిసికొని, హరిజనులు ప్రభుత్వోద్యోగుల ఆజ్ఞలనల్లంఘింపరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగేరీతిని ప్రవర్తింపరాదని హితవు చెప్పిరి. ఒకటి రెండేండ్లు వేచివుంటే హరిజనుల కష్టాలు తీరేకాలం వస్తుందనిరి.

చర్మకారకులకు హితవు

తర్వాత మంత్రిగారు ఏలూరులో చర్మకారక మహాసభలో పాల్గొనిరి. అచ్చట వారికి పరమస్తుదాసుగారికి స్వాగత పత్రములు సమర్పింపబడినవి. కూర్మయ్యగారు ఉపన్యసించుచు ఇన్నివందలమంది కార్మికులు నివసించే ఈ పేట పట్టణం మధ్యలో ఉన్నప్పటికి కూడా, వీధికి ఒక నీటిపంపు, ఒక ఎలక్ట్రిక్ లైటన్నా వేసేతలంపు మునిసిపాలిటీకి కలగక పోవడం వారికి వీరియం దెంతశ్రద్ధ ఉన్నదో తెలుపుచున్నదన్నారు. అపరిశుభ్రంగా ఉండే ఈ హరిజనపేటలోకి తాము వస్తున్నా, మునిసిపలు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగాని, హెల్త్ఆఫీసరుగాని, చివరకు శానిటరీ ఇన్స్పెక్టరుగాని, లేకపోవడం, ఈ సిబ్బందికి ప్రభుత్వమంటే ఏమీ లక్ష్యములేదని స్పష్టపరుస్తోందని, మంత్రిగా తా మీ సంగతి గమనిస్తున్నామనిరి.

నేడు చర్మకారకవృత్తి వర్తకుల యితరకులాల వాళ్ళచేతుల్లోకిపోయిందని, కార్మికులు సహకారసంఘములు ఏర్పాటు చేసికొని, శాస్త్రీయ పద్ధతులమీద వృత్తిలో అభివృద్ధి పొందాలనిరి.

లంకపేటలో మంత్రిగారు చర్మకారక కార్మికుల గృహవసతి విషయమై విచారించిరి. జాతీయ చర్మకారక కార్మిక సంఘాధ్యక్షుడు హనుమాన్ పెట్టి రామారావుగారు మంత్రిగారికి మెమొరాండం సమర్పించిరి.

మంత్రిగారు కార్మికులకు, గృహవసతి నిమిత్తం భూమి అక్రైవరుచేయించెదమనిరి. అటుపైన మంత్రిగారు దెందులూరు వ్యవసాయకూలి సభయందు పాల్గొనిగుండుగోలను వెళ్లిరి. అచ్చట జరిగిన సభలో పైన చెప్పిన విధముగ ఉపన్యసించిరి.

ఏలూరు తాలూకా కిసాన్ కాంగ్రెసుకు అధ్యక్షుడుగ గారపాటి వెంకటకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగ వడ్లపట్ల సింహాద్రి అప్పారావు, సహాయకార్యదర్శిగ జిల్లా సీతయ్యగార్లు ఎన్నిక అయిరి.

శారదా గ్రంథాలయ వార్షికోత్సవము

అనకాపల్లి, అక్టోబరు 12: శ్రీ శారదా గ్రంథాలయ పదునొకండవ వార్షికోత్సవము శ్రీమతి సి. అమ్మన్నరాజాగారి అధ్యక్షతను మొన్న జరిగినది. ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ, తెన్నేటి విశ్వనాథము, స్త్రీజనోద్ధరణగరించి ఉపన్యసించిరి. పద్మావతి, కృష్ణకుమారి పార్వతీ బాలగేయములు, కృతులు పాడిరి. కార్యదర్శి గ్రంథి కన్నయ్య పంతులు, భాండాగారి పి./వి. కృష్ణమాచార్యులుగార్లు ఎల్లరకు వందనము లర్పించిరి.

స్థానిక పురపాలక సంఘమువారు శ్రీమతి అమ్మన్నరాజాగారికి సన్మాన పత్రము సమర్పించిరి.

ఆంధ్ర విజ్ఞానపరిషత్తు జై. యం. సి. ఎ; ఎస్ప్లనేడ్, 18-10-48 సాయంత్రం 5-30 విద్వాన్ శ్రీ టి. కోదండరామయ్య ప్రసంగం "సంకీర్తన కవులు-తాళ్లపాక వారు" అధ్యక్షులు శ్రీ అర్కుగంపిల్లే.

కలరా ఉధృతం తగ్గుచున్నది

చెన్నపట్టణం, అక్టోబరు 16: చెన్నపట్టణంలో కలరావ్యాధి ఉధృతం తగ్గుచున్నది. ఈ దినం 16 కేసులు ఆసుపత్రిపంపబడినవి. ఈ సంఖ్యలో నివాసాలు లేక రోడ్లమీద నివసించువారే ఎక్కువమంది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika, Press, No. 7, Thambu Chetty St. Madras.

"జలజవహర్"

సింధియా నౌకకు స్వాగతం

రాష్ట్రపరిశ్రమలమంత్రి ప్రశంస

మదరాసు, అక్టోబరు 17: "భారతదేశ స్వాతంత్ర్యోదయముతో బాటు, భారతీయ నౌకాభివృద్ధి కూడ త్వరలో జరిగి భారతీయులచే తయారుచేయబడి, భారతీయులే నడిపించు నౌకలసేకం సిద్ధమయే రోజు రాగలదని ఎదురుచూచుచున్నాను. కోస్తా వాణిజ్యమే కాక, దూరదేశ వ్యాపారం కూడ దేశీయ నౌకలతోనే జరిగి, మన పూర్వ సంప్రదాయములు తిరిగి కొనసాగునని ఆశించుచున్నాను" అని శ్రీ పితారామరెడ్డి గారు, మదరాసు పరిశ్రమల శాఖ మంత్రి, నిన్న సాయంకాలం మదరాసు హార్బరులో సింధియా కంపెనీవారి "జలజవహర్" అను ప్రయాణీకుల నౌకకు స్వాగత మొసంగుచు నుడివిరి.

"మదరాసు రాష్ట్రమునకు విశేషమైన సముద్రతీరం గలదు. పూర్వకాలం దూరదేశ ప్రయాణాలు వ్యాపారాలు చేసిన కీర్తిగలదు. కనుక యిపుడుకూడ తిరిగి అప్పటివలె వ్యాపారం సాగించుటకు తగిన నౌకాసౌకర్యాలు కావాలి. విశాఖపట్నం, మదరాసు, కొచినులవంటి నౌకాశ్రయములు గలవు. ఇంకను రేవుస్థలములు, నౌకాశ్రయములు పెంచవచ్చు. వాటియందు యింకను పెద్దనౌకలు విశ్రమించుటకు అవకాశములు కల్పించవచ్చును. అపుడు యీ దేశవర్తకులు తమసరకులను, యెక్కువచవుకగ సులభంగా ఎగుమతులు చేసి, అవసరమగు దిగుమతులను గూడ చేసుకోవచ్చును."

ఇండియా నౌకాపరిశ్రమ అభివృద్ధికొరకై సింధియా కంపెనీవారు ఒనర్చిన కృషిని కొనియాడుచు "జలజవహరు" ఘరానా మనుష్యులు అతి సౌఖ్యంగా ప్రయాణంచేయుట కనువగు ప్రయాణీకుల నౌకగ తయారుచేసిరనియు, ఇండియాలో కోస్తా వాణిజ్యము భారతీయ నౌకలకేఉండాలని పట్టుపట్టి వాదించి గెలిచినదీ కంపెనీయే యనియు, భారతీయ హక్కుల కొరకై యీ కంపెనీవారు పోరాడిన విషయం అందరికి తెలిసినదేననియు చెప్పిరి.

"జలజవహర్"లో నౌకాహారులకు గూడ తగిన సౌకర్యములు చేయుట తమబోటివారికంతో ఉపయోగంగా నుండుననియు, కనుక నౌకాహారుల తరపున యీ కంపెనీవారికి కృతజ్ఞత దెల్పుచున్నానియు, అశ్లీల స్త్రీలనుగూడ వారికి అందాలుద్దుకొనే గదులు యేర్పాటుచేసినందుకు సంతోషింతురనియు చెప్పిరి.

సింధియాకంపెనీ యేజంటులగు షేకు అహమ్మదు కౌతరుగారు, యీ స్టీమరు రాకసందర్భమున అల్పాహారములందు యేర్పాటుచేసిరి. ప్రభుత్వోద్యోగులనేకులు, పురపెద్దలు వచ్చియుండిరి. కంపెనీ తరపున సయ్యదు మహమ్మదు కౌతరుగారు స్వాగతమొసంగుచు, ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన మొదటి ఏడాదిలోనే సింధియావారు నౌకాపరిశ్రమయందు ప్రశంసనీయమగు అభివృద్ధి చూపిరనియు, వీరికృషివలన ఎక్కువ లాభం పొందేది దక్షిణదేశ వర్తకులేననిరి. డబ్ల్యు. ఎల్. అట్కిన్సనుగారు, "జలజవహరు" కెప్టను కృతజ్ఞతదెల్పుచు, "జలజవహర్" ఆపేరు సూచించినట్లు నిజముగ జలాభరణమేననిరి.

తరువాత మంత్రిగారికి అతిథులకు స్టీమరంతా చూపిరి. ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బందులేకుండా యితరదేశాల ఆడంబరమగు నౌకలకేమీ తీసుపోకుండా, ఆధునిక సౌకర్యములన్నియు యిందు సమకూర్చబడినవి. స్నానానికి పడకకు ఏర్పాటులుగల స్వయం సమృద్ధి గదులు. విశాలమయిన ఆహారశాలలు, విశ్రాంతిశాలలు, వరండా కేబిన్, స్త్రీలకు ప్రత్యేకగదులు కలవు. 56 ప్రథమ తరగతి, 46 ఎకనమికు తరగతి ప్రయాణీకులకు స్థలం గలదు. స్నానగుండంకూడ యేర్పాటు చేసిరి. బిడ్డలాడుకొనుటకు ప్రత్యేకం గది యొకటున్నది. ప్రయాణీకులేగాక, 6000 టన్నుల సామానుగూడ రవానా చేయగలదు. బంగారం వెండి గొంపోవుటకు భద్రమయిన గదు లేర్పాటుచేసిరి. "జలజవహర్" అను యింకొక ప్రయాణీకుల నౌకయే సింధియా కంపెనీ సరిగా యిటువంటిదే తయారు చేయించిరి అది అపుడే ప్రయాణాలు సాగించుచున్నది. ఇంకా రెండు ఇంగ్లాండులో కట్టించుచున్నారు. ఈ కంపెనీవారు తయారుచేయించు నౌకలన్నింటిని పూర్తిగ భారతీయోద్యోగుల చేతనే నడిపించినంతమంది ఆఫీసరులను తయారుచేయుచున్నారు.

కొత్త కార్పొరేషన్ సభ్యులకు విందు

చెన్నపట్నం, అక్టోబరు 17: కొత్తగా కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నుకొనబడిన యం. కె. సుబ్రహ్మణ్యం (దక్షిణ మాంబళం), థియోబాల్డ్ (మద్రాసు వాణిజ్యసభ) గార్లకు నిన్న సాయంకాలం చెన్నపురిలోని బిన్నీ వస్త్ర వర్తకులు కన్నెమరా హోటల్‌లో విందుచేసిరి. స్థానిక శాఖామాత్యుడు చంద్రమౌళిగారు పౌర ప్రముఖులు విందులో పాల్గొనిరి.

బర్మా, ఆస్ట్రేలియాలకు విమాన సర్వీసు

ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఖుర్షీద్‌లాల్ ప్రకటన

చెన్నపట్నం, అక్టో 16: రంగూన్, సింగపూర్, ఆస్ట్రేలియాలకు విమానసర్వీసు నౌక దానిని సెలకొల్పవలెనని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా, భారత ప్రభుత్వంలో రహదారి సౌకర్యాల శాఖా సహాయమంత్రిగా ఉన్న ఖుర్షీద్ లాల్ గారు నేడిక్కడ ఎపోసిటేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేసిరి. ఆయన ఇంకనూ ఈ కింది అంశములను కూడ తెలియజేసెను.

"ఈవిషయమై త్వరలోనే ఒకనిర్ణయం చేయబడుతుంది. ఈసర్వీసును కేవలం ప్రభుత్వమే నిర్వహించవలెనా లేక 'ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్' సంస్థవలెనే ఇతరులతో కలిసి నిర్వహించవలెనా అన్న అంశమే ఇప్పుడు ముఖ్యంగా ఆలోచించబడుతున్నది. ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ అధ్వర్యాన ప్రస్తుతం ఇండియా బ్రిటన్‌ల మధ్య 15 రోజులకు 3 ప్రయాణములు జరుగుతున్నవి. ఇకనుంచీ వారమునకు 2 ప్రయాణములు జరుగునట్లు చేయవలెనని ప్రభుత్వం నిశ్చయించినది.

వార్తా పత్రికలకు, వార్తా సంస్థలకు, వాణిజ్యసంస్థలకు అవసరమైన టెలిప్రింటర్లు (ఒకచోట అచ్చుకొడుతుండగా మరొకచోట తీగద్వారా కాగితంమీద అచ్చుకొట్టే యంత్రం) లభ్యమయేటట్లు చేయుటకు ప్రభుత్వం తన శక్త్యానుసారం కృషిచేస్తున్నది. వార్తా పత్రికలు, వార్తా సంస్థలకొరకై తంతి, తపాలాశాఖవారు టెలిఫోన్ ఏర్పాట్లలో కొన్నితీగెలను ప్రత్యేకించి వున్నారు. వాణిజ్యసంస్థలకు కూడా ఇటువంటి సౌకర్యంచేయబడుతున్నది. టెలిప్రింటర్లు చాలతక్కువగానే లభిస్తున్నప్పటికీ అందరికీ లభించేట్లు చేయప్రయత్నాలు జరుగుతున్నవి.

తంతి సౌకర్యాల విస్తరణ

తంతి తపాలాశాఖను విస్తరించుటకై ప్రభుత్వం అనేక సన్నాహాలు చేస్తున్నది. దేశంలోగల రాష్ట్రరాజధానులన్నిటికీ, ప్రధాన నగరాలన్నిటికీ వైర్లెస్ ప్రసార సౌకర్యాలు నెలకొల్పవలెనని ఆలోచించబడినది. త్వరలోనే ప్రభుత్వ ఆర్థికస్థాయి సంఘం ఈ విషయాన్ని చర్చిస్తుంది.

ఝురియా, అసన్‌సోల్ బొగ్గుగనుల లోనూ, ఉదకమండలం కూనూరులలోనూ ఆటోమాటిక్ టెలిఫోన్ సౌకర్యమును నెలకొల్పుటకు పథకములు సిద్ధమైనవి. దూరప్రాంతములకు సరాసరి పిలుపులు సులభం చేసేనిమిత్తం దూరప్రాంతాలను కలుపుతూ తీగలను వేయప్రతిపాదించబడినది. ఈపనికి 18 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదు. దేశమంతా సంపూర్ణమైన తంతి సౌకర్యములను నెలకొల్పుటకు పై చెప్పిన పథకములే కాక 30 కోట్ల ఖర్చుతో 15 సంవత్సరాల ప్రణాళిక ఒకటి ఆలోచించబడుతున్నది."

"పనివారు ప్రభుత్వంతో సహకరించాలి"

ఖుర్షీద్ లాల్ విజ్ఞప్తి

చెన్నపట్నం, అక్టోబరు 15: భారత ప్రభుత్వపు తంతితపాలాశాఖా ఉపమంత్రి శ్రీ ఖుర్షీద్‌లాల్, అదే శాఖ కార్యదర్శి శ్రీ వి. కె. ఆర్. మీనన్‌తోసహా బెంగుళూరునుంచీ ఢిల్లీ కిపోవుచు, నిన్న చెన్నపట్నములో దిగిరి.

లాల్‌గారు మీనంబాకంలోని వాతావరణ పరిశోధనాలయము (మెటిరియాలాజికల్ అబ్జర్వేటరీ)ను చూచిరి. అచట ప్రాంతీయ వాతావరణ శాఖా డైరెక్టర్ డా॥ యస్. ఆర్. సర్దార్, పరిశోధనాలయోద్యోగి శ్రీ శ్రీనివాసయ్య, పరిశోధనాలయ కార్యక్రమమును వివరించిరి. ఆ పైన ఉపమంత్రిగారు నుంగంబాకంలోని ప్రాంతీయ వాతావరణాలయమును కూడా చూచిరి.

చెన్నపట్నం టెలిఫోన్ ఎక్స్‌చేంజ్‌ని పోస్టు, టెలిగ్రాఫ్ ఆఫీసులనుకూడా ఖుర్షీద్ లాల్‌గారు సందర్శించిరి.

మద్రాసుప్రాంతపు తంతితపాలా పనివారల సంఘపు ప్రతినిధులు లాల్‌గారిని సందర్శించి, కేంద్రవేతన సంఘపు సిఫారసులను అమలులో పెట్టవలెనని కోరిరి. ఢిల్లీకిపోయి, ఈ విషయమై తెలుసుకొనెదనని ఉపమంత్రిగా రనిరి. తంతితపాలా పనివారలు వివిధసంఘములుగా విభజింపబడుటకంటె, అందరు ఒకేసంఘముగా చేరవలెననియు, ఇందులకై త్వరలో వివిధ సంఘ ప్రతినిధుల సమావేశమును జరుపప్రయత్నించుచున్నామనియు చెప్పిరి. పనివారు ప్రభుత్వముతో సహకరింపవలెననియు, గాంధీ స్మారకనిధికి విరాళము లివ్వవలెననియుకూడా సంఘ ప్రతినిధులతో ఖుర్షీద్ లాల్‌గారు చెప్పిరి.

మద్రాసు మంత్రుల విందు

చెన్నపట్నం, అక్టోబరు 16: భారత ప్రభుత్వ తంత్రి ఖుర్షీద్ లాల్ గారికి మద్రాసు మంత్రి వర్గం సెంట్‌జార్జికోటలో నేడు సాయంకాలం 4 గంటలకు అల్పాహారవిందు చేసిరి.

సంపాదకలేఖలు

యస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

అయ్యా,

ఎస్.ఎస్. ఎల్.సి. విద్యార్థులకు అక్టోబరులో పరీక్షలు ప్రారంభించుట, 1950 మార్చిదాకు, పైవిధముననే పరీక్షలు జరుగుతవని చెప్పి. 3 అవకాశములను నాల్గొనర్చుట బాగుగానే ఉన్నది. కాని విద్యాశాఖవారి క్రొత్త ప్రకటనలో అక్టోబరు పరీక్షా ఫలితములు ప్రకటించబడుటకు ముందే, మార్చిపరీక్షకు వెళ్లే విద్యార్థులు రుసుమును చెల్లించు గడువుదాటును గనుక అక్టోబరు పరీక్షలలో తప్పిన విద్యార్థులు మార్చిపరీక్షలందు కూర్చొనుటకు అవకాశము లేదని తెలిపిరి. ఈ అవకాశము లేదని మొదటే తెలిసినచో విద్యార్థులు పాఠశాలల్లో "సప్లిమెంటరీ" విద్యార్థులుగా చేరి ఒకేతూరి మార్చి నెలలో కూర్చొనేవారు. అక్టోబరు పరీక్షలు ఇంటర్, బి.ఏ. పరీక్షలమోస్తరుగా నుండునని పాఠశాలలో చేర్చలేదు. కాగా ఈక్రొత్త ప్రకటనవారి ఆశలను వ్యర్థపరచడమే కాక అభివృద్ధి నిరోధకముగా నున్నది. కాన ఎస్. ఎస్. ఎల్. సి. బోర్డువారు అక్టోబరు పరీక్షలలో తప్పే విద్యార్థులను, మార్చి పరీక్షలలో కూర్చొనుటకు వీలుకలిగించవలెనని కోరుచున్నాను.

మోహనరావు జగతాప్,
మదనపల్లి.

* * *

ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘ వ్యవహారాలు

అయ్యా,

'ఆంధ్ర పత్రిక' అక్టోబర్ 7 వ తేదీ పత్రికలో "ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘ స్థాయి సంఘం తీర్మానాలు" అను శీర్షిక క్రింద వెలువడిన విషయములు చాలా ఆశ్చర్యము కలిగించుచున్నవి. అందులో ఏదో ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘ స్థాయి సంఘ సమావేశము జరిగినట్లు ఆ సమావేశములో కొన్ని తీర్మానములు జరిగినట్లును తెలుపబడినది. సక్రమముగ ఏర్పడి వ్యవహరించుచున్న ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘ స్థాయి సంఘ సమావేశము సెప్టెంబరు 30 వ తెదీనాడు జరిగినమాట వాస్తవమే. ఆ సమావేశము అప్పటికి ఆ సంఘమునకు కార్యదర్శినిగానున్న శ్రీమతి ఈడుపుగంటి రత్నమాంబగారే జరిపిరి. క్రమముగా సభ్యులైనవారు చేరి కూర్చొన్నపిమ్మట శ్రీమతి రత్నమాంబగారు క్రొత్తగా కొందరిని సభ్యులుగా చేర్చించి, సంఘ నియమావళికి విరుద్ధముగ ఆనాటి సమావేశములో వారిని సభ్యురాండ్రుగా చేర్పించవలెనని పట్టుపట్టిరి. మరిన్ని అదివరకు సక్రమముగా సభ్యులుగానున్నవారు సభలో పాల్గొనకూడదని ఆక్షేపించుచూ, గత సమావేశపు తీర్మానములు వ్రాసినట్టి సభ్యురాండ్రు శ్రీమతి రత్నమాంబగారు దస్కతులు చేసినట్టి మినిట్స్‌బుక్ సమావేశమునకు తీసుకొనిరాక, మరుసుపరచి, ఆమెయు, ఆమెతోడి వారు కొందరును, ఆక్రమవాదములు జరిపి సభ్యురాండ్రు సంతకములు చేయుచున్న పుస్తకము హటాత్తుగ తీసుకొనివెళ్లి, పిలిచినను రాకుండా, అనంతపురంనుండివచ్చిన సభ్యురాలిని తన ఇష్టమువచ్చిన అధ్యక్షురాలికి ఓటు ఇవ్వమనికోరి, ఆమె అంగీకరించనందున ఆమెను పుస్తకముమీద సంతకము చేయనియ్యలేదు. పిమ్మట మొత్తము 19 మంది సభ్యులలో సభ విడిచిపోయిన సభ్యులు 6 గురుగాక, మిగిలిన 13 మంది సభ్యురాండ్రతో కార్యక్రమము నడిపి ఆనాడు జరిగిన చర్య అంతయు వేరొక పుస్తకముపై వ్రాసి సంతకములు చేసియుండిరి.

సక్రమ సంఘమునకు ప్రతిహతముగ రాష్ట్ర మహిళాసంఘ నిబంధనియమావళికి విరుద్ధముగచేయు తీర్మానములు చెల్లనేరవని వేరుగ చెప్పనవసరములేదు. ఈ విషయములు అఖిల భారత మహిళాసంఘమువారికిని తెలియజేయడమైనది.

కొండ పార్వతీదేవి,
గుంటూరు.

మదరాసు రేడియో

అక్టోబరు 19 మంగళవారం

మదరాసు (2)

ఉ. 7. స్వాగతం 7-10 తె. వార్తలు. 7-30. ఎస్. అనంతకృష్ణన్ పాట. 8. ఇం. వార్తలు. 8-30 జయలక్ష్మి జగన్నాథన్ పాట. 1గం. మహిళా మండలి (తెలుగు) 1-30 ఇం. వార్తలు. 2-5 తె. వార్తలు. 2-15 హైస్కూలు విద్యార్థులకు (తెలుగు) 4గం. ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులకు (తెలుగు) 5-30 ఆర్. కె. శ్రీరాములు, ఫిడేలు. 6 ఇం. వార్తలు. 6-20 ఎస్. వి. కృష్ణమూర్తి. 6-30 గ్రామస్థులకార్యక్రమం (తెలుగు) 7-15 తె. వార్తలు 7-30 ఆధునిక విజ్ఞాన వికాసము. డా॥ ఎ. ఎ. సుందరరావు ప్రసంగం. 7-40 పాలఘాట్ రామభాగవతార్ పాట. 9. ఇం. వార్తలు 9-40. ఎం. డి. రామనాథ అయ్యర్ పాట. ఇతర వేళలందు రికార్డులు.

PREVENTION IS BETTER THAN CURE

ఖరీదు 30 బిళ్ళలు రు. 1-6;
100 బిళ్ళలు రు 3 (పన్నుఆదనం)
గవర్నమెంటు డిపార్టుమెంట్లు, ఆస్పత్రులు, పరిశ్రమలకు ప్రత్యేక ధరలు.

ఏటేటా ఇండియా, పాకిస్థాన్, సిలోన్, బర్మాలలో 100,000,000 మంది మలేరియాతో బాధపడుచున్నారు. మీకు మలేరియా సోకితే—'పాలుడ్రైన్' సరియైన మోతాదు గురించి మీ డాక్టరు నడగండి.

అయినప్పటికీ, చికిత్సకంటె నివారణ ఉత్తమమైనది. మీ కుటుంబ ఆరోగ్యమును కాపాడండి. కుటుంబములో ప్రతి వారికి వారానికి మూడు 'పాలుడ్రైన్' బిళ్ళలు యివ్వండి. లేదా మీకు ఉత్తమమని తోచినచో, ప్రతి మూడురోజులకు ఒక బిళ్ళ యివ్వండి.

మీ ఆవరణలో దోమలుగల గృహములో గాని మరి యే ప్రదేశములో గాని "గమాక్సిన్" క్రిమి సంహారిణి వాడటం ఉత్తమము.

మలేరియానుండి కాపాడుటకు 'PALUDRINE' పాలుడ్రైన్ ఒక్కటే శరణ్యము

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.

కలకత్తా — బొంబాయి — మద్రాసు — కొచ్చిన్ — న్యూఢిల్లీ — కాన్పూర్.

నాయకుని అనుసరించుడు!

మీ ఆరోగ్యమునకు గాను
ప్యాశింగ్ షో సిగరెట్లు
PASSING SHOW
Cigarettes

10 సిగరెట్లు 4 అణాలు. అమలులో వున్నచోట స్థానికపుపన్ను అదనం